## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

هُوَالَّذِیۡ جَعَلَ لَکُمُ الَّیۡلَ
لِتَسۡکُنُوۡا فِیۡہِ وَالنَّہَارَ مُبۡصِرًا ؕ
اِنَّ فِیۡ ذٰلِکَ لَاٰیٰتٍ لِّقَوۡمٍ یَّسۡمَعُوۡنَ

(سورۃ یونس، آیت 68)

**అనువాదం:** మీరు విశ్రాంతి పొందుటకు రాత్రిని చేసినవాడే అతడు. పగులును ప్రకాశింప జేయునట్టిది చేసెను. (మాటలు) విను వారి కొరకు దీనిలో నిశ్చయముగా పలు సంకేతములు ఉన్నవి.

**(యూనూస్: 68)**


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

సంపుటి: **10**
సంచిక : **9**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadr.in

**27 ఫిబ్రవరి 2025 క్రీ, శ. 27 తబ్లీఫ్ 1404 హి, శ.**
**28 షహబాన్ 1446 హి,ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హాందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేకముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**ఇన్ని లాభాలు, ఇన్ని ప్రయోజనాలు ఉన్నటు వంట నమాజ్ సమయాన్ని వృధా చేస్తుందని భావించడం ఎంతటి విచిత్రమైన విషయం. అదే పగలు మొత్తం, రాత్రి మొత్తంను వ్యర్థ్యమైన, అనవసరమైన పనుల కోసం, ఆటల కోసం మరియు ప్రదర్శనల కోసం వెచ్చించడాన్ని తీరికలేని సమయంగా చెప్పుకోవడం జరుగుతుంది.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

నమాజ్ చదవడం మరియు వజూ చేయడం వలన శారీరక ప్రయోజనాలు కూడ ఉన్నాయి. వైద్యులు ఇలా తెలిపారు. ఒకవేళ ఎవరైన ప్రతి రోజు ముఖము కడుగక పోయినచో వారికి కన్నులు వస్తాయి. అంతేగాకా అవి కన్నుల వెంట నీరు కారునట్టి జబ్బుగా మారుతాయి. దీని వలన అనేక ఇతర జబ్బులు కూడ జనిస్తాయి. అలాంటప్పుడు మరి వజూ చేసుకోవడానికి ఎందుకు చచ్చిపోతున్నారు?. ఇది ఎంత గొప్ప విషయమో చూడండి. నోటిలో నీళ్ళు వేసుకోని పుక్కిలించడం జరుగుతుంది. వేపపుల్ల వేసుకోవడం వలన నోటి దురువాసన కూడ మాయమైపోతుంది. దంతాలు పటిష్టముగా ఉంటాయి. ఫలితముగా బలమైన అహార పదార్థాలను కూడ దంతాలు మొత్తగా నములుతాయి. అప్పుడు అహారం త్వరగా జీర్ణమవుతుంది. మరల ముక్కును కూడ శుభ్రపర్చుకోవడం జరుగుతుంది. ముక్కులో ఏదైన దుర్వాసన చేరినచో అది మేథస్సును చెడగొడుతుంది. వజూ చేయడం వలన కలిగే చెడు ఏమిటో ఇప్పుడు చెప్పండి?. ఆ తరువాత అతడు అల్లాహ్ తాలా వైపు తన విన్నపాలను తీసుకవెళ్ళుతాడు.అల్లాహ్ ముందు తన అవసరాలను విన్నవించుకునే అవకాశం అతనికి లభిస్తుంది. దుఆలు చేయడానికి తగిన సమయం దక్కుతుంది. అధికముగా చూసినచో నమాజ్‌లలో ఒక గంట సమయం వెచ్చించబడు తుంది. నిజానికి కొన్ని నమాజ్‌లు 15 నిమిషాల కంటే తక్కువ సమయంలోనే పూర్తి అవుతాయి. అయినా కూడ, ఇన్ని లాభాలు, ఇన్ని ప్రయోజనాలు ఉన్నటు వంట నమాజ్ సమయాన్ని వృధా చేస్తుందని భావించడం ఎంతటి విచిత్రమైన విషయం. అదే పగలు మొత్తం, రాత్రి మొత్తంను వ్యర్థ్యమైన, అనవసరమైన పనుల కోసం, ఆటల కోసం మరియు ప్రదర్శనల కోసం వెచ్చించడాన్ని తీరికలేని సమయంగా చెప్పుకోవడం జరుగు తుంది. ఒకవేళ దృఢమైన విశ్వాసం ఉన్నట్లైయితే, దృఢమైన విశ్వాసంను ప్రక్కన పెట్టుము, కనీసం విశ్వాసమే ఉన్నట్లయితే, ఇలాంటి పరిస్థితి ఎందుకు వస్తుంది?. ఇంత స్థాయికి ఎందుకు దిగజారిపోతారు?.

ఇంతటి స్థాయికి విశ్వాస ప్రామాణికాలు దిగజారి నప్పటికి, ఒకవేళ ఎవరైన వాటిని గుర్తించి, ఆ బలహీనతలను దూరం చేయడానికి తగిన వైద్యం చేయించుకోమ్మని సూచించినా లేక మానవుడు అల్లాహ్ నుండి శక్తి మరియు సామర్థ్యమును పొందునట్టి మార్గములను గూర్చి తెలియజేసినా కూడ అట్టి వ్యక్తిని కాఫిర్ మరియు దజ్జాల్ అని పిలుస్తున్నారు. నేను మరల చెబుతున్నాను. ఒకవేళ వీరు విశ్వాసపు ఫలితాన్ని నమ్మకలేక పోయినచో కనీసం విశ్వాసాన్ని విధిగానైన భావించండి. విధిగావించబడిన వాటి వలన కూడ గొప్ప గొప్ప ప్రతిఫలాలు వెలువడుతాయి. చూడండి!. ......... గొప్ప గొప్ప విజ్ఞానములు ప్రథమముగా విధిగావించబడిన ఆదేశాలపైనే ఆధారపడి ఉంటాయి. కావున విశ్వాసాన్ని కూడ విధిగా భావించి అనుసరించుచున్నచో అతడు ఖాళి చేతులతో ఉండడు అనే నమ్మకం అప్పుడైన కల్గుతుంది. కాని ఇక్కడ చూసినచో పరిస్థితి ఎలా ఉన్నదనగా , విశ్వాసాన్ని పూర్తిగా నిరర్థకమైన వస్తువుగా భావించడం జరుగుతుంది.

**(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 41, ఎడిషన్ 2018)**

**అల్లాహ్ తాలా నుండి ఈ భూమిపై ఏదైన పరంపర స్థాపించబడినప్పుడు, షైతాన్‌తో అనుబంధాన్ని కల్గిఉన్నటు వంటి కొన్ని దుష్ట ఆత్మలు తమ ప్రతాపాన్ని చూపిస్తుంటాయి.**

సయ్యద్నా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు అల్ హాజ్ అధ్యాయపు 53వ సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెల్పినారు.

“ తమ ప్రతి పనిలో, ప్రతి లక్ష్యంలో, ప్రతి ఉద్దేశంలో, ప్రతి ఆకాంక్షలో, ప్రతి ఉత్సాహంలో షైతాన్ ఆటంకం కల్పించ నటు వంటి ఏ ప్రవక్త, ఏ సందేశహరుడు నేటి వరకు అవతరించ లేదు. ఎందుకనగా ఒకవేళ ప్రవక్త విజయాన్ని సాధించినచో తనకు ఎక్కడ చోట దక్కదని షైతాన్‌కు తెలుసు. ఏ విధముగానైతే చావుకు దగ్గరైన వ్యక్తి చావు నుండి తప్పించు కోవడానికి ఎలాగైతే ప్రయత్నం చేస్తాడో అదే విధముగా షైతాన్ మరియు దాని వారసులు ప్రవక్తలు మరియు వారి సమాజీలకు వ్యతిరేకముగా తమ శక్తి యుక్తులన్నింటిని ఖర్చు చేస్తాయి. చనిపో బోతున్న వ్యక్తిని చూసిన వారికి బహుశ ఈ విషయం అర్థమై ఉంటుంది. వారు స్పృహ కోల్పుయినప్పుడు, ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితు లలో, వారి శక్తి మొత్తం అంతరిస్తున్న సమయంలో, బలం మొత్తం పోయిన తరువాత, చనిపోవడానికి కొన్ని నిమిషాల ముందు కూడ చనిపోబోతున్న ఆ వ్యక్తి మరల ఈ ప్రపంచంలోకి తిరిగి రావాలను కున్నట్లుగా పూర్తిగా బలప్రయోగం చేస్తాడు. ఆ క్రమంలో అతని శరీరం పూర్తిగా కదిలిపోతుంది. మెడ పట్టు కుంటుంది. ఏ విధముగానైన బ్రతుక వలెనని, చివరి అణువు వరకు పోరాడు తుంటాడు. మానవుని పరిస్థితి ఇలా ఉ ంటుంది. స్పృహ కోల్పోయిన వ్యక్తి పూర్తిగా బలహీనుడు అవుతాడు. ఎండిపోయిన పుల్ల వలే తయారు అవుతాడు. అలాంటప్పుడు స్పృహ కోల్పోకపోతే మరి ఏమవుతుంది?. బలహీనుడు ఎందుకు కాడు.?. **(తదుపరి సంచికలో)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ అబూహురైర రజియల్లాహ్ అన్హుఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. చాలా ఎక్కువగా పాలు ఇచ్చునట్టి ఒంటెను బహుమానంగా ఇవ్వడం ఎంత గొప్ప విషయమో. అదే విధముగా చాలా ఎక్కువగా పాలు ఇచ్చునట్టి మేకను కూడ బహుమానంగా ఇవ్వడం ఎంతో గొప్ప విషయం. అది ఉదయం మేత కోసం వెళ్ళడానికి ముందు ఒక పాత్ర నిండా పాలు ఇచ్చునదై, మేత నుండి తిరిగి వచ్చిన తరువాత మరల ఒక పాత్ర నిండా పాలు ఇచ్చునదై ఉండాలి.

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఉత్తమ సుగుణాలు 40 వరకు ఉన్నాయి. వాటిలో అత్యున్నతమైన సుగుణం ఎక్కువగా పాలు ఇచ్చునట్టి మేకను బదులుగా ఇవ్వడం. ఎవరైతే పుణ్యం లభిస్తుందనే నమ్మకంతో, అల్లాహ్ తాలా పుణ్య వాగ్దానం నిజమైనదని భావించి ఆయా సుగుణాలలో ఏ ఒక్క సుగుణాన్ని అలవర్చుకున్నచో, అల్లాహ్ తాలా చేసిన వాగ్దానంను నమ్మినందున అల్లాహ్ తాలా అతని నమ్మకం మరియు విశ్వాసం వలన అతనిని స్వర్గంలోకి ప్రవేశింపజేస్తాడు.
హస్సాన్ ఇలా తెలిపారు. మేము ఎక్కువగా పాలు ఇచ్చునట్టి మేకలను కానుకగా ఇచ్చే సుగుణాన్ని వీడి ఇతర సుగుణాలను లెక్కించేవారము. ఉదా॥ సలాంకు ప్రతిగా సమాధానం ఇవ్వడం, తుమ్మినప్పుడు దుఆ చదవడం, దారిలో ఉన్నటు వంటి ఇబ్బంది కర వస్తువులను తీసి ప్రక్కకు వేయడం వంటి ఇతర సుగుణాలను లెక్కించుకునే వారము. కాని మేము కేవలం 15 సుగుణాలనే అలవర్చుకోగలిగాము.

**(సహి బుఖారి, సంపుటి 4, కితాబుల్ హిబా)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఈ రోజు ఖందఖ్ యుద్ధంను గూర్చి లేదా అహ్జాబ్ యుద్ధంను గూర్చి మీ ముందు ప్రస్తావించుతాను. ఈ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరం అనగా ఫిబ్రవరి, మార్చి 627వ సంవత్సరంలో జరిగింది.

అదే విధముగా బనూ ఫజార తెగవారు కూడ తమ నాయకుడైన ఉయయినా నాయకత్వంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయుటకు సిద్ధపడినది. ఇందుకోసం ఉయయినా తన మిత్రపక్ష తెగవారైన బనూ అసద్ వారికి కూడ సహకరించమని కోరాడు. అందువలన బనూ అసద్ తెగ నాయకుడు తులైయాహ్ అసదీ ఈ ఆహ్వానాన్ని స్వీకరించాడు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అహజాబ్ యుద్ధంనకు ముందు అబూ సుఫ్యాన్ లేఖకు ఇలా సమాధానంను పంపారు: వినూ! చివరికి అల్లాహ్ తాలాయే మమ్ములను విజేయులను చేయును. ఓ గాలిబ్ వంశానికి చెందిన మూర్ఖులారా! మీ లాత్, ఉజ్జా, ఇసాఫ్, నాయిల, హుబుల్ లు ముక్కలు ముక్కలు అయ్యే రోజు త్వరలోనే వస్తుందని గుర్తుంచుకో...!. ఆ రోజున మీకు ఈ మాటలన్ని తప్పక గుర్తుకు వస్తాయి.

ఖందకము త్రవ్వాలనే నిర్ణయం కేవలం హజ్రత్ సల్మాన్ ఫారసి రజియల్లాహు తాలా అన్హు గారి సలహా మేరకే కాకుండా అల్లాహ్ తాలాయే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అట్టి విధానంను తెలియజేశాడు.

అహజాబ్ యుద్ధమునకు గల కారణాలు, యుద్ధ ప్రారంభ స్థితిగతులు మరియు ఘటనల ప్రస్తావన.

పాకిస్తాన్ అహ్మదీయులు మరియు ప్రపంచ శాంతి భద్రతల కోసం ప్రత్యేక దుఆల ప్రస్తావన.
అదే విధముగా పాకిస్తానీ అహ్మదీయులకు దుఆలు, దాన ధర్మాలు చేయాలని తెల్పుతూ ప్రత్యేక సూచన.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 06 సెప్టెంబర్ 2024, ( 06 తబూఖ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈ రోజు ఖందఖ్ యుద్ధంను గూర్చి లేదా అహ్జాబ్ యుద్ధంను గూర్చి మీ ముందు ప్రస్తావించుతాను. ఈ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరం అనగా ఫిబ్రవరి, మార్చి 627వ సంవత్సరంలో జరిగింది.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి. ఎం.ఏ పేజి 573)**

పవిత్ర ఖుర్‌ఆన్‌లో అహ్జాబ్ యుద్ధంను గూర్చి ఈ విధముగా పేర్కొనడం జరిగింది.

اَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اذْكُرُوْا نِعْمَةَ اللّٰهِ عَلَيْكُمْ اِذْ
جَآءَتْكُمْ جُنُوْدٌ فَاَرْسَلْنَا عَلَيْهِمْ رِيْحًا وَّ جُنُوْدًا لَّمْ تَرَوْهَا وَكَانَ اللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرًا
﴿۱۰﴾ اِذْ جَآءُوْكُمْ مِّنْ فَوْقِكُمْ وَمِنْ اَسْفَلَ مِنْكُمْ وَاِذْ زَاغَتِ الْاَبْصَارُ وَبَلَغَتِ الْقُلُوْبُ
الْحَنَاجِرَ وَتَظُنُّوْنَ بِاللّٰهِ الظُّنُوْنَا ﴿۱۱﴾ هُنَالِكَ ابْتُلِيَ الْمُؤْمِنُوْنَ وَزُلْزِلُوْا زِلْزَالًا شَدِيْدًا
﴿۱۲﴾ وَاِذْ يَقُوْلُ الْمُنٰفِقُوْنَ وَالَّذِيْنَ فِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ مَّا وَعَدَنَا اللّٰهُ وَرَسُوْلُهٗۤ اِلَّا غُرُوْرًا
﴿۱۳﴾ وَاِذْ قَالَتْ طَّآئِفَةٌ مِّنْهُمْ يٰۤاَهْلَ يَثْرِبَ لَا مُقَامَ لَكُمْ فَارْجِعُوْا وَيَسْتَاْذِنُ فَرِيْقٌ مِّنْهُمُ
النَّبِيَّ يَقُوْلُوْنَ اِنَّ بُيُوْتَنَا عَوْرَةٌ وَمَا هِيَ بِعَوْرَةٍ اِنْ يُّرِيْدُوْنَ اِلَّا فِرَارًا ﴿۱۴﴾ وَلَوْ دُخِلَتْ
عَلَيْهِمْ مِّنْ اَقْطَارِهَا ثُمَّ سُئِلُوا الْفِتْنَةَ لَاٰتَوْهَا وَمَا تَلَبَّثُوْا بِهَاۤ اِلَّا يَسِيْرًا ﴿۱۵﴾ وَلَقَدْ كَانُوْا
عَاهَدُوا اللّٰهَ مِنْ قَبْلُ لَا يُوَلُّوْنَ الْاَدْبَارَ وَكَانَ عَهْدُ اللّٰهِ مَسْـُٔوْلًا ﴿۱۶﴾ قُلْ لَّنْ يَّنْفَعَكُمُ
الْفِرَارُ اِنْ فَرَرْتُمْ مِّنَ الْمَوْتِ اَوِ الْقَتْلِ وَاِذًا لَّا تُمَتَّعُوْنَ اِلَّا قَلِيْلًا ﴿۱۷﴾ قُلْ مَنْ ذَا الَّذِيْ
يَعْصِمُكُمْ مِّنَ اللّٰهِ اِنْ اَرَادَ بِكُمْ سُوْٓءًا اَوْ اَرَادَ بِكُمْ رَحْمَةً وَلَا يَجِدُوْنَ لَهُمْ مِّنْ دُوْنِ اللّٰهِ وَلِيًّا
وَّلَا نَصِيْرًا ﴿۱۸﴾ قَدْ يَعْلَمُ اللّٰهُ الْمُعَوِّقِيْنَ مِنْكُمْ وَ الْقَآئِلِيْنَ لِاِخْوَانِهِمْ هَلُمَّ اِلَيْنَا وَلَا
يَاْتُوْنَ الْبَاْسَ اِلَّا قَلِيْلًا ﴿۱۹﴾ اَشِحَّةً عَلَيْكُمْ فَاِذَا جَآءَ الْخَوْفُ رَاَيْتَهُمْ يَنْظُرُوْنَ اِلَيْكَ تَدُوْرُ
اَعْيُنُهُمْ كَالَّذِيْ يُغْشٰى عَلَيْهِ مِنَ الْمَوْتِ فَاِذَا ذَهَبَ الْخَوْفُ سَلَقُوْكُمْ بِاَلْسِنَةٍ حِدَادٍ اَشِحَّةً
عَلَى الْخَيْرِ اُولٰٓئِكَ لَمْ يُؤْمِنُوْا فَاَحْبَطَ اللّٰهُ اَعْمَالَهُمْ وَكَانَ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ﴿۲۰﴾
يَحْسَبُوْنَ الْاَحْزَابَ لَمْ يَذْهَبُوْا وَاِنْ يَّاْتِ الْاَحْزَابُ يَوَدُّوْا لَوْ اَنَّهُمْ بَادُوْنَ فِي الْاَعْرَابِ
يَسْاَلُوْنَ عَنْ اَنْۢبَآئِكُمْ وَلَوْ كَانُوْا فِيْكُمْ مَّا قٰتَلُوْۤا اِلَّا قَلِيْلًا ﴿۲۱﴾ لَقَدْ كَانَ لَكُمْ فِيْ رَسُوْلِ
اللّٰهِ اُسْوَةٌ حَسَنَةٌ لِّمَنْ كَانَ يَرْجُوا اللّٰهَ وَ الْيَوْمَ الْاٰخِرَ وَ ذَكَرَ اللّٰهَ كَثِيْرًا ﴿۲۲﴾ وَ لَمَّا رَاَ
الْمُؤْمِنُوْنَ الْاَحْزَابَ قَالُوْا هٰذَا مَا وَعَدَنَا اللّٰهُ وَ رَسُوْلُهٗ وَ صَدَقَ اللّٰهُ وَ رَسُوْلُهٗ وَ مَا زَادَهُمْ
اِلَّاۤ اِيْمَانًا وَّ تَسْلِيْمًا ﴿۲۳﴾ مِنَ الْمُؤْمِنِيْنَ رِجَالٌ صَدَقُوْا مَا عَاهَدُوا اللّٰهَ عَلَيْهِ فَمِنْهُمْ مَّنْ
قَضٰى نَحْبَهٗ وَمِنْهُمْ مَّنْ يَّنْتَظِرُ وَمَا بَدَّلُوْا تَبْدِيْلًا ﴿۲۴﴾ لِّيَجْزِيَ اللّٰهُ الصّٰدِقِيْنَ بِصِدْقِهِمْ وَ
يُعَذِّبَ الْمُنٰفِقِيْنَ اِنْ شَآءَ اَوْ يَتُوْبَ عَلَيْهِمْ اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ﴿۲۵﴾ وَ رَدَّ اللّٰهُ الَّذِيْنَ
كَفَرُوْا بِغَيْظِهِمْ لَمْ يَنَالُوْا خَيْرًا وَ كَفَى اللّٰهُ الْمُؤْمِنِيْنَ الْقِتَالَ وَ كَانَ اللّٰهُ قَوِيًّا عَزِيْزًا ﴿۲۶﴾

అనువాదం: ఓ విశ్వాసులారా! మీ వద్దకు సైన్యము వచ్చినప్పుడు అల్లాహ్ మీకు అనుగ్రహించినది జ్ఞాపకము చేసుకోనుడు. మేము వారికి విరుద్ధముగా ఒక గాలిని పంపితిమి. మీరు చూడని సైన్యములను పంపితిమి, మీరు చుయుచున్న దంతయు అల్లాహ్ కనిపెట్టుచుండును. ం వారు మీ వద్దకు మీ పై భాగము నుండి, మీ క్రింది భాగము నుండి వచ్చినప్పుడుచ కనులు చూచుట మరిచి స్థంబించి, హృదయములు కంపించుచు పైకెగ బాకినప్పుడు, మీరు అల్లాహ్‌ను పరిపరి విధముగా అనుమానించుచుండిరి. ం అచట విశ్వాసులు ఆపదలో పడవేయబడిరి. కఠినముగా (పరీక్షించబడి) కదిలించబడిరి. ం దాంబికులు, హృదయములలో

రుగ్మతలున్న వారిట్లనిరి: మాతో అల్లాహ్, అతని ప్రవక్త మోసము తప్ప మరే వాగ్దానము చేయలేదు. ం అప్పుడు వారిలో ఒక వర్గము ఇట్లనెను: ఓ యస్రిబ్ నివాసులారా! మీరాగు సమయం ఇకలేదు. కనుక తిరిగిపోండు, వారిలో ఒక వర్గము సందేశహరునితో ఇట్లనుచు అనుమతినడిగెను. నిశ్చయముగా మా ఇండ్లు భద్రముగా లేవు. నిజమునకు అవి భద్రముగానే యున్నవి. వారు కేవలం పారిపోవుటకు మాత్రము సంకల్పించి యుండిరి. ం వారిపై దాని (పురపు) ప్రతి వైపు నుండి దాడి చేయబడిన తరువాత వారితో పీడనమునకు అడుగబడినచో వారు తప్పక వెనుకాడక ఉపక్రమించువారు. ం దీనికి పూర్వము వారు వీపులు చూపమని అల్లాహ్‌తో వాగ్దానము చేసి యుండిరి. అల్లాహ్‌తో చేయబడిన వాగ్దానము తప్పక అడుగబడును. ం నీవు ఇట్లనుము. మీరు మరణము నుండి గాని, హత్య నుండి గాని పారిపోయినచో మీ పారిపోవుట మీ కెన్నడు లాభించదు. అట్లు చేసినచో మీరు కొంత లాభము తప్ప మరేమి పొందరు. ం నీ విట్లు అడుగుము. అల్లాహ్ మీకు ఏదేని బాధ కలిగించగోరిన గాని, మీకు అనుగ్రహించగోరిన గాని మిమ్ము తప్పించు గల వాడెవడున్నాడు?. వారు తమ కొరకు అల్లాహ్ తప్ప సంరక్షకుడు గాని, సహాయకుడు గాని పొందరు. ం మీలో (ధర్మ యుద్ధము నుండి) ఆపు వారిని అల్లాహ్ బాగుగా ఎరుగును. మావైపు రండు, అని తమ సోదరులతో అందురు. చాలా తక్కువ మంది తప్ప వారు యుద్ధమునకు రారు. ం మీకు విరుద్ధముగా చాలా లోభమును పయోగింతురు. ఏదేని భయము కలిగించు (సమయము) వచ్చినప్పుడు, వారు నీ వైపు మరణమాసన్నమైన వాని వలె వారి కనులు తిరుగునట్లు నీవు వారిని చూచెదవు. భయము పోయినప్పుడు వారు (తన) పదునైన మాటలతో మీకు కష్టము కలిగింతురు. మేలు కలుగు విషయములో లోభమును ఉపయోగింతురు. (వాస్తవమునకు) విశ్వసించని వారే వీరు. కనుక వీరి కర్మలను అల్లాహ్ వ్యర్థ పరచెను. అల్లాహ్‌కిది చాలా సులభము. ం ఇంత వరకు కూడ సైన్యములు పోలేదని వారు అనుమానింతురు. సైన్యములు (తిరిగి) వచ్చినచో అడివి నివాసుల మధ్యయుండి, మీ స్థితి గతులు తెలుసు కొనుచు యుండిన బాగుండేదని (ఆశతో) గోరుదురు. వారు మీలో నుండినను చాలా తక్కువ యుద్ధములో పాల్గొనువారు. ం నిశ్చయముగా మీ కొరకు (అనగా) అల్లాహ్‌ను పరలోక దినమును నమ్ముచు అల్లాహ్‌ను తరుచుగా స్తుతించు ప్రతివాని కొరకు అల్లాహ్ ప్రవక్తలో మంచి ఆదర్శమున్నది. ం విశ్వాసులు సైన్యములను చూచినప్పుడు ఇట్లనిరి. అల్లాహ్ అతని ప్రవక్త మాతో చేసిన వాగ్దానమిదే దగా! అల్లాహ్ అతని ప్రవక్త సత్యము పలికి యుండిరి. వీరికిది విశ్వాసము విధేయతలో పెంచెను. ం విశ్వాసులలో అల్లాహ్‌తో ఏ విషయము కొరకు వాగ్దానము చేసి యుండిరో దానిని సత్యరూపమిచ్చిన పురుషులున్నారు. వారిలో తన మొక్కుబడిని చెల్లించినవాడు కూడ యున్నాడు. వారిలో ఇంత వరకు ఎదురు చూచుచున్నవాడు కూడ యున్నాడు. వారు (తమనడవడి)లో ఎట్టి మార్పు చేయలేదు. ం అల్లాహ్ సత్యవంతులకు వారి సత్యమునకు ప్రతిఫలమిచ్చుటకు దాంబికులకు కోరినచో శిక్షించుటకు లేదా వారి పశ్చత్తాపముతో యాచించిన క్షమాపణను స్వీకరించుచు వారి వైపు శ్రద్ధవహించుటకు, ఇట్లగును నిశ్చయముగా అల్లాహ్ క్షమాగుణ ప్రపూర్ణుడు, పరమ కారుణ్యమూర్తి. ం అల్లాహ్ అవిశ్వాసము నవలంబించు వారిని ఎట్టి మేలు పొందునట్లు కోపతాపాలతో తిరిగిపంపివేసెను. అల్లాహ్ విశ్వాసుల కొరకు యుద్ధములో చాలును. అల్లాహ్ గొప్ప బలవంతుడు, శక్తివంతుడు.

**(అహ్‌జాబ్ 10-26)**

ఇవి ఖుర్‌ఆన్ షరీఫ్‌యొక్క సూక్తుల అనువాదం.

ఈ యుద్ధానికి గల కారణాలు మరియు ఈ యుద్ధానికి ఈ పేరు ఎలా వచ్చింది? అని విషయాలను చూసినచో ఈ యుద్ధాన్ని ఖందఖ్ యుద్ధం అని కూడ పిలుస్తారు. ఎందుకనగా అరబ్ సాంప్రదాయం, విధానాలకు భిన్నముగా ఈ యుద్ధం జరిగింది. మొదటిసారిగా ముసల్మానులు ఖందఖాలను త్రవ్వి దాడులను నుండి కాపాడుకుంటూ యుద్ధం చేశారు. పైగా ఈ యుద్ధాన్ని అహ్‌జాబ్ యుద్ధం అని కూడ పిలుస్తారు. ఖుర్‌ఆన్ కరీంయే ఈ యుద్ధానికి ఈ పేరు పెట్టింది. అహ్‌జాబ్ హిజబ్‌కు బహువచనం. దాని అర్థమేమనగా వర్గాల లేదా సముదాయాల సమ్మేళనం. నిజానికి చూసినచో ఈ యుద్ధంలో అరబ్‌కు చెందిన అనేక తెగలవారు, అనేక సముదాయాలు ఏకమై కలిసికట్టుగా ముసల్మానులపై దాడి చేశారు. అందుకే ఈ యుద్ధానికి అహ్‌జాబ్ యుద్ధం అని నామకరణం చేయడమైనది.

ఇక చూసినచో యుద్ధానికి గల కారణాలు ఇలా గలవు. హిజ్రి 4వ సంవత్సరం రబీఉల్ అవ్వల్ మాసంలో యూద మతానికి చెందిన బనూ నజీర్ తెగవారు వాగ్దాన భంగాన్ని పాల్పడుతూ, తిరుగుబాటు చేస్తు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయాలని కుట్రలు పన్నారు. అందువలన వారిని మదీనా నుండి వెలివేయడం జరిగింది. వాగ్దాన భంగాన్ని పాల్పడడం, తిరుగుబాటు చేయడం వంటి చర్యలకు పాల్పడిన తెగలకు చాలా కఠినమైన శిక్షలు విధించడం జరుగుతుంది. కాని వారి విన్నపాల మేరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని క్షమించివేస్తూ, వారిపై దయ చూపుతూ వారిని కేవలం బహిష్కరించారు. అందువలన ఈ తెగవారు తమ మొత్తం సరుకులను, సామాగ్రిని తమ వెంట తీసుకోని ఖైబర్ ప్రాంతానికి వెళ్ళి నివాసం ఏర్పర్చుకున్నారు. కాని కేవలం నాలుగు మాసాలు గడిచిన తరుణంలోనే ఈ అపకారపు మరియు కుట్ర పూరిత తెగవారైన యూదులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లాంకు వ్యతిరేకముగా అత్యంత భయంకరమైన పన్నాగంను రచించారు. ఒకవేళ ఆ పన్నాగమే నెరవేరినచో ముసల్మానులు పూర్తిగా నాశనమైపోయేవారు. వారు రచించుకున్న పన్నాగం ప్రకారం బనూ నజీర్ తెగకు చెందిన నాయకుడు హుయ్యా బిన్ అఖ్‌తబ్ తనకు ఉన్నటు వంటి గర్వం, పొగరు మరియు ఇస్లాంకు వ్యతిరేకముగా చేస్తున్న కుట్రల దృష్ట్యా అతనిని యూదుల అబూజహల్‌గా పిలువబడేవాడు. కావున అతడు తనతో పరిచయం ఉన్నటు వంటి ఇతర నాయకులతో కలిసి మక్కాకు వెళ్ళాడు. అక్కడ అబూసుఫ్యాన్ మరియు ఇతర ఖురైష్ నాయకులను కలిసాడు. ఆపై ఖురైష్‌తో " మేము మీకు సహకరిస్తాము, మేము ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు వారి మిత్రులను ఆనావాళ్ళు లేకుండా నాశనం చేయాలని సంకల్పించుకున్నాము. ఈ క్రమంలోనే మేము మీ వద్దకు వచ్చాము. తద్వార మనం అందరం కలిసి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు వారి మిత్రులందరికి వ్యతిరేకముగా ఒక ఒప్పందం చేసుకుందాం. " అని అన్నారు. అన్యారాధులైన ఖురైష్‌లకు ఇంతకు మించి మరేమి కావాలి?. వారు కూడ ముందు నుండే ఇలాంటి రక్తపాతపు ఆలోచనలతో ఉండి, బదర్ మరియు ఉహద్ వంటి యుద్ధాలు చేశారు. కాని వారు తమ మనోవాంచను పూర్తి చేసుకోలేక పోయారు. అందువలన బదర్ యుద్ధపు ప్రతీకారం మరియు ఉహద్ యుద్ధపు గాయాలు మరల వారి మనస్సులో రాజేసుకున్నాయి. కావున అబూ సుఫ్యాన్ బనూ నజీర్‌కు చెందిన ఆయా నాయకులకు స్వాగతం పలుకుతూ ఇలా అన్నాడు. మీరు మా ఇంటికి వచ్చారు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)తో శత్రుత్వంలో మాకు సహాయం అందించేవారే మాకు ప్రజలందరిలో కన్న అత్యంత ఆప్తులు. ఆ తరువాత వారు చర్చించుకున్న తరువాత ఖురైష్‌లకు చెందిన 50 మంది మరియు యూదులకు చెందిన నాయకులు ఖానా కాబాకు ఉన్నటు వంటి పరదాను పట్టుకోని గట్టి సంకల్పంతో " మనం అందరం కలిసి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు వారి మిత్రులందరిని సర్వనాశనం చేద్దాం" అని ప్రమాణాలు చేశారు. మొత్తానికి అబూసుఫ్యాన్‌తో కలిసి మదీనాపై ఒక గట్టి దాడి చేయుటకు తగిన స్కీంను మరియు తేదిలను నిర్ధారించుకున్న తరువాత బనూ నజీర్‌కుచెందిన ఈ బృందం ముసల్మానుల రక్తం కన్నులతో చూడాలని ఆరాటపడుతున్న మరియు అనేక సందర్భాలలో దాడులు చేసి ఓటమిని చవి చూసిన అరబ్‌కు చెందిన ఇతర తెగల వైపు ప్రయాణించింది. ఈ క్రమంలోనే వారు ముందుగా బనూ ఘత్ఫాన్ వద్దకు వెళ్ళారు. ఈ తెగవారు అరబ్ దేశంలోనే అత్యంత ధైర్యవంతులుగా పరిగణించ బడుతారు. పైగా ముసల్మానులకు వ్యతిరేకముగా కుట్రలు, కుతంత్రాలు చేయుటలో కూడ ఆరితేరినవారు. కావున యూదులు వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయుటకు ఆహ్వానించారు. అందుకు ప్రతిఫలముగా ఖైబర్‌కు చెందిన ఒక సంవత్సరపు ఖర్జూర ఫలములు కూడ బహుమానంగా అందిస్తామని ఆశ చూపారు. అంతేగాకా తమతో పాటు మక్కాకు చెందిన ఖురైష్‌లు కూడ పాల్గొంటున్న విషయాన్ని తెలిపారు. అందుకు బనూ ఘత్ఫాన్ తెగవారు కూడ మద్దతు ఇస్తున్నట్లుగా, తమ వైపు నుండి 6000 మంది సైనికులతో సహాయం చేస్తామని వాగ్దానం చేశారు. ఆ తరువాత ఈ యూద బృంధం బనూ సులైమ్ తెగ వారి వద్దకు వెళ్ళింది. ఇది కూడ ముసల్మానులపై దాడి చేయాలని సంకల్పించుకోని, ఏమి చేయలేక ఉండిపోయిన మరొక తెగ. ఇంత పెద్ద మొత్తంలో మూకుమ్మడిగా సైనిక దాడిచేస్తున్న విషయం తెలుసుకున్న ఈ తెగవారు సంతోషంతో మద్దతు ఇస్తున్నట్లుగా ప్రకటించారు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 363-364, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (ఘజ్వాయే అహ్‌జాబ్, రచయిత అల్లామా ముహమ్మద్ అహ్మద్ బాష్మీల్ పేజి 62, ప్రచురణ నఫీస్ అకాడమీ ఉర్దూ బాజార్ కరాచి)**

అదే విధముగా బనూ ఫజార తెగవారు కూడ తమ నాయకుడైన ఉయయినా నాయకత్వంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయుటకు సిద్ధపడినది. ఇందుకోసం ఉయయినా తన మిత్రపక్ష తెగవారైన బనూ అసద్ వారికి కూడ సహకరించమని కోరాడు. అందువలన బనూ అసద్ తెగ నాయకుడు తులైయాహ్ అసదీ ఈ ఆహ్వానాన్ని స్వీకరించాడు. అదే విధముగా బనూ ముర్రా మరియు బనూ అష్జఅ తెగలకు చెందిన వారు కూడ ఈ యుద్ధంలో ప్రత్యేకమైన సైనిక బలంగా నిలిచారు. ఈ తెగల వారందరు తమ వీరత్వం వలన అరబ్ దేశం మొత్తంలోనే చాలా పేరు ప్రఖ్యాతలను గడించాయి.

**(సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 7, పేజి 270-271, దారుస్సలామ్ రియాజ్)**

ఈ వివరాలను పేర్కొంటూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వ్రాసారు: " మక్కాకు చెందిన ఖురైష్‌లు మరియు నజద్‌కు చెందిన తెగలైన ఘత్ఫాన్ మరియు సులైమ్‌లు గతంలో ముసల్మానులపై దాడి చేసినప్పటికి ఓటమిపాలైనందున ప్రతిరోజు మదీనా వారికి వ్యతిరేకముగా ఏదో ఒక వ్యూహాన్ని రచిస్తూనే ఉండేవి. కాని ఇప్పటి వరకు ఆ తెగలన్నియు ఐక్యమత్యంగా తమ బలాన్ని ఇస్లాంకు వ్యతిరేకముగా యుద్ధమైదానంలో ఎన్నడు చూపించలేక పోయాయి. కాని ఎప్పుడైతే

యూద తెగకు చెందిన బనూ నజీర్ ప్రజలు తమ ద్రోహం వలన మరియు కుట్రలకు పాల్పడడం వలన మదీనా నుండి బహిష్కరించబడ్డారో అప్పుడు వారి నాయకులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి విషయంలో చూపించిన అట్టి ఉపకారమును మర్చిపోయి" ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం (వారిని శిక్షించకుండా) చాలా పెద్ద ఉపకారం చేశారు. దానిని వారు మర్చిపోయారు. " అపకారమునకు పాల్పడుతూ చెల్లాచెదరుగా పడిఉన్న అరబ్‌కు చెందిన తెగలన్నింటిని ఒకేత్రాటిపైకి తీసుక వచ్చి, ఒక చోటఏకం చేసి ముసల్మానులను నామరూపాలు లేకుండా నాశనం చేయుటకు ప్రయత్నించాలని కుట్రలు పన్నారు. నిజానికి యూదులు చాలా తెలివిగలవారు మరియు చురుకైనవారు, పైగా ఇలాంటి కుట్రలలో, కుతంత్రాలలో ఆరితేరిన వారు కావున వారి ఈ భయంకరమైన పన్నాగం కార్యరూపం దాల్చుకున్నది. ఫలితముగా అరబ్‌కు చెందిన తెగలన్నియు ఒకేత్రాటిపైకి వచ్చి ముసల్మానులతో యుద్ధం చేయుటకు మైదానంలోకి వచ్చాయి. యూదుల నాయకులైన సల్లామ్ బిన్ అబీల్ హుఖైఖ్, హుయ్యా బిన్ అఖ్తబ్, కినాన బిన్ అర్రబీఇలు ఇట్టి భయంకరమైన కుట్రలో కీలక పాత్రను పోషించారు. కావున ఈ దుష్టులు తమ క్రొత్త నివాసమైన ఖైబర్ నుండి బయలుదేరి హిజాజ్ మరియు నజద్ ప్రాంత తెగలలో పర్యటించారు. ముందుగా వారు మక్కాకు చేరుకోని ఖురైష్‌లను తమతో కలుపుకున్నారు. అంతేగాకా ఖురైష్ నాయకులను సంతోషపర్చుటకు వారితో ముసల్మానుల ధర్మం కంటే మీ ధర్మమే (విగ్రహారాదన, అన్యారాధన) చాలా గొప్పది అని కూడ చెప్పడానికి వెనుకాడలేదు. " ఇలా ఆ యూదులు పలికారు. " ఆ తరువాత వారు నజద్‌కు చేరుకోని ఘత్ఫాన్ తెగవారిని కూడ తమతో కలుపుకున్నారు. అంతేగాకా ఆ తెగకు చెందిన ఇతర శాఖలైన ఫజార, ముర్రా మరియు అష్జఅలకు చెందిన వారిని కూడ తమతో పాటు యుద్ధంలో పాల్గొనడానికి సిద్ధము చేశారు. ఆ తరువాత ఖురైష్ మరియు ఘత్ఫాన్‌ల రెచ్చగొట్టు కార్యక్రమాల వలన బనూ సులైమ్, బనూ అసద్ తెగల వారు కూడ ఇస్లాంకు వ్యతిరేకముగా ఏకమవుతున్న కూటమిలోకి చేరుకున్నారు. మరోవైపు యూదులు తమ మిత్రపక్షమైన బనూ సఅద్‌కు కూడ సందేశం పంపించి తమకు సహాయం అందించే విధముగా సిద్ధము చేసుకున్నారు. ఇంతటి బలవంతమైన కూటమియే గాకుండా ఖురైష్‌లు కూడ తమ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగలతో తాము చెప్పినట్లుగా వినే తెగలవారిని తమతో కలుపుకున్నారు. అలా పూర్తి సన్నహాలు చేసుకున్న తరువాత, అరబ్ ఎడారి ప్రాంతంలో ఉన్నటు వంటి ఈ రక్తపిపాస తెగలు ముసల్మానులను నాశనం చేయాలనే సంకల్పంతో ఒక ఉగ్రరూపం దాల్చిన నదీ ప్రవాహం వలే మదీనాపై దాడి చేయుటకు వాలిపోయాయి. ఈ ప్రపంచం నుండి ఇస్లాంను నామరూపాలు లేకుండా చేయనంత వరకు తిరిగి వెళ్ళిపోమని భీష్మించికూర్చున్నారు. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి. ఎం.ఏ పేజి 573–574)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఈ ఘటనను గూర్చి ఇలా తెలిపారు. " యూదులకు చెందిన రెండు " తెగలు "....తగాదులు, అల్లరులు, అలజడులు సృష్టించడం వలన మరియు హత్యలు చేయుటకు కుట్రలు పన్నడం వంటి వాటి వలన మదీనా నుండి బహిష్కరించబడ్డాయి. వాటిలో ఒకటి బనూ నజీర్. వీరిలో కొంత మంది సిరియా వైపు ప్రస్థానం చేయగా, మరికొంత మంది ఉత్తర దిశలో ఉన్నటు వంటి ఖైబర్ నగరం వైపుకు వెళ్ళిపోయారు. ఈ ఖైబర్ అనే నగరం అరబ్‌కు చెందిన యూదులందరి అతి పెద్ద కేంద్రీయ నగరం. పైగా కోటలతో నిర్మించబడిన నగరం. ఇక్కడికి చేరుకున్న తరువాత బనూ నజీర్ తెగవారు ముసల్మానులకు వ్యతిరేకముగా అరబ్ ప్రజలను రెచ్చగొట్టడం ప్రారంభించారు. మక్కా వారు ముందు నుండే శత్రువులుగా ఉన్నారు. కావున వారిని ఇంకా రెచ్చగొట్టవలసిన అవసరం ఏ మాత్రం లేదు. అదే విధముగా నజద్‌లో ఉన్నటు వంటి ఘత్ఫాన్ తెగవారు కూడ అరబ్ తెగలలో అత్యంత ప్రాధాన్యతను కల్గియున్నది. ఆ తెగ ప్రజలు కూడ మక్కా వారితో ఉన్నటు వంటి స్నేహం వలన ఇస్లాంను వ్యతిరేకించడం ప్రారంభించారు. ఇప్పుడు యూదులు ఖురైష్ మరియు ఘత్ఫాన్ ప్రజలను రెచ్చగొట్టడమే కాకుండా బనూ సులైమ్, బనూ అసద్, ఇతర మరో రెండు బలమైన తెగల వారిని కూడ ముసల్మానులకు వ్యతిరేకముగా రెచ్చగొట్టడం ప్రారంభించారు. అదే విధమగా బనూ అసద్ అనే తెగ నిజానికి యూదుల మిత్రపక్షమైన తెగ అయినందున వారిని కూడ మక్కాకు చెందిన అవిశ్వాసులు తమకు మద్దతు ఇచ్చువిధముగా మార్చుకున్నారు. చాలా సుదీర్ఘమైన ఏర్పాట్లు చేసుకున్న తరువాత అన్ని బలమైన తెగలన్నియు ఒక కూటమిగా తయారైనాయి. ఆ కూటమిలో మక్కా వారు కూడ ఉన్నారు. మక్కాకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగల వారు కూడ చేరిపోయారు. అదే విధముగా నజద్ మరియు మదీనాకు ఉత్తర దిశ ప్రాంతంలో ఉన్నటు వంటి తెగల వారు కూడ చేరిపోయారు. యూదులు కూడ చేరిపోయారు. అలా ఆ తెగల వారందరు కలిసి మదీనాపై దాడి చేయుటకు ఒక బలమైన సైన్యంగా తయారైనారు. "

**(దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 267)**

ఖురైష్ మరియు ఇతర తెగల వారు ఈ యుద్ధం కోసం బయలు దేరు విషయంను గూర్చి మరియు వారి సంఖ్యను గూర్చిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. మక్కాకు చెందిన ఖురైష్‌లు 4వేల మంది సైన్యంతో బయలు దేరినారు. వారికి నాయకత్వం అబూ సుఫ్యాన్ వహిస్తున్నాడు. సవారీ సైనికుల నాయకత్వం ఖాలిద్ బిన్ వలీద్ వహించసాగాడు. అతడు ఖురైష్‌ల సమావేశ కార్యాలయమైన దారున్నిదాలో జెండాను సిద్ధం చేశాడు. ఆ జెండాను ఉస్మాన్ బిన్ తల్హా పట్టుకున్నాడు. అతడు తరువాత ఇస్లాంను స్వీకరించాడు. అతడు తనతో పాటు 300ల అశ్వదళ సైన్యం, 1500ల ఒంటెల సైన్యంను వెంటపెట్టుకున్నాడు. బనూ సులైమ్ కు చెందిన 700 మంది సైనికులు కూడ ఖురైష్‌లతో కలిసిపోయారు. వారికి నాయకత్వం సుఫ్యాన్ బిన్ అబ్దు శంష్ వహిస్తున్నాడు. బనూ అసద్ తెగ వారు తులైహా బిన్ ఖువైలద్ నాయకత్వంలో బయలుదేరినారు. బనూ ఫజారా తెగ నుండి 1వెయ్యి మంది సైనికులు బయలుదేరినారు. వారికి ఉయయినా బిన్ హిసన్ నాయకత్వం వహించాడు. బనూ అష్జఅ తెగ నుండి 400ల మంది సైనికులు బయలు దేరినారు. వారికి మసూద్ బిన్ రుఖైలా నాయకత్వం వహించాడు. బనూ ముర్రా తెగ నుండి 400ల మంది సైనికులు బయలుదేరినారు. వారికి హారిస్ బిన్ ఔఫ్ ముర్రి నాయకత్వం వహించాడు. బనూ ఘత్ఫాన్ తెగ నుండి 6000ల మంది సైనికులు పాల్గొంటారు అని వాగ్దానం చేశారు. మరియు యూదుల వైపు నుండి 2000ల మంది రిజర్వు సైనికులు ఉన్నారు. వీరు ఆ పెద్ద సైన్యం వెనకాల చివరి క్షణంలో దాడి చేయడం కోసం వెనకాల ఉన్నారు. ఈ విధముగా ఈ యుద్ధంలో పాల్గొనుటకు వచ్చిన వివిధ తెగలకు చెందిన సైనికులును చూసినచో తక్కువలో తక్కువగా 10,000ల మంది ఉన్నట్లుగా, ఇతర కథనాల దృష్ట్యా 24000ల సమీపంలో ఉన్నట్లుగా పేర్కొన్నారు. వీరందరికి నాయకత్వం అబూ సుఫ్యాన్ బిన్ హర్బ్ వహించసాగాడు. అప్పటి వరకు ఈ సైన్యం అరబ్ చరిత్రలోనే అతి పెద్ద సైన్యంగా పేర్కొనడం జరిగింది.

**(హయాతే ముహమ్మద్ (స), ముహమ్మద్ హుస్సేన్ హైకల్ పేజి 434, ప్రచురణ బుక్ కార్నర్ జీలం)(సుబాలుల్ హుదా వ ర్రిషాద్, సంపుటి 4, పేజి 364, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహూత్)(ఘజ్వా అహజాబ్, అల్లామా ముహమ్మద్ అహ్మద్ బాషిమ్ల్ పేజి 153, ప్రచురణ నఫీస్ అకాడమీ, ఉర్దూ బాజార్ కరాచి)(ఫ్రాంగ్ సీరత్ పేజి 299, జవార్ అకాడమీ కరాచీ)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి గారు ఈ విషయాన్ని ఈ విధముగా పేర్కొన్నారు. "అవిశ్వాసులు సిద్ధము చేసుకున్న ఈ సైన్యంలో సైనికులను 10,000ల నుండి 15000ల వరకుగా భావించడం జరిగింది. కొన్ని కథనాల దృష్ట్యా 24000ల వరకు కూడ ఉండవచ్చునని పేర్కొనడం జరిగింది. ఒకవేళ 10 వేల మంది సైనికులే అనుకున్నా కూడ, ఆ కాలం దృష్ట్యా దానిని కూడ చాలా పెద్ద సైన్యంగానే చెప్పుకోవచ్చును. సుమారు అంతకు ముందుగా అరబ్ తెగలకు చెందిన యుద్ధ వీరులు ఇంత పెద్ద సైన్యంగా ఏ యుద్ధంలో పాల్గొన్నట్లుగా ఎక్కడ కనిపించదు. ............ ఇంత పెద్ద సైన్యానికి అబూసుఫ్యాన్ బిన్ హర్బ్‌యే నాయకత్వం వహించాడు. ..... యుద్ధ సామాగ్రి, తినుబండారాలు కూడ వారికి సరిపడు నంతగా ఉన్నాయి. ఈ విధముగా ఈ సైన్యం హిజ్రి 5వ సంవత్సరం, షవ్వాల్ మాసంలో అనగా ఫిబ్రవరి, మార్చి 627వ సం॥లో మదీనా వైపు బయలుదేరింది."

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి గారు ఎం.ఏ పేజి 574)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా పేర్కొన్నారు. " అనేక మంది చరిత్రకారులు ఈ సైన్యం యొక్క సంఖ్యను సుమారుగా 10,000 ల నుండి 24,000 వరకు ఉంటుందని పేర్కొన్నారు. కాని ఇక్కడ చూసినచో అరబ్ తెగల వారి సమ్మిళిత సైన్యం కేవలం 10,000 ల వరకే ఉంటుందనడం సరికాదు. ఖచ్చితముగా 24,000 ల మంది అని చెప్పనటు వంటి కథనాలే సరి అయినవిగా చెప్పవచ్చును. ఒకవేళ అంతగా లేకున్నచో తక్కువలో తక్కువగా 18,000ల నుండి 20,000ల వరకు తప్పకుండా ఉండవచ్చును. మదీనా ఒక సాధారణ నగరం. ఈ నగరంపై మొత్తం అరబ్ దాడి చేయడం సాధారణమైన విషయం కాదు. మదీనాలోని పురుషులను ఏకం చేసినచో (అందులో వృద్ధులు మరియు పిల్లలను చేర్చినచో) కేవలం 3,000ల మంది మాత్రమే ఉన్నారు. అందుకు భిన్నముగా చూసినచో శత్రువు సైన్యం 20,000ల నుండి 24,000ల మధ్యలో ఉంటుంది. పైగా వారందరు యుద్ధ సైనికులు. యువకులు, పోరాడుటకు సిద్ధముగా ఉన్నవారు. అయితే నగరంలో ఉండి రక్షించుకునే పరిస్థితులు ఏర్పడినచో అందులో పిల్లలు, వృద్ధులు కూడ పాల్గొంటారు. కాని సుదూర ప్రాంతానికి వెళ్ళి దాడి చేయుటకు కేవలం యువకులు మరియు ఆరోగ్యముగా బలిష్టముగా ఉన్నవారు మాత్రమే బయలుదేరుతారు. కావున ఇక్కడ ఖచ్చితమైన విషయం ఏమిటనగా, శత్రువులు 20,000ల మంది అయినా లేక 25,000ల మంది అయినా వారందరు యువకులు మరియు బలిష్టులు, యుద్ధ విద్యలు నేర్చినగలవారు. కాని మదీనా వారిని చూసినచో పిల్లలు, వృద్ధులను కలిపి లెక్కబెట్టిన కూడకష్టముగా మొత్తం 3,000ల మంది ఉన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోని చూసినచో అనగా ఒకవేళ మదీనాసైన్యం 3,000ల మంది అని భావించినచో అప్పుడు శత్రువుల సైన్యం 40,000లుగా భావించవలసి ఉంటుంది." ఇక్కడ అసలు పోటియే లేకుండ పోయింది. "ఒకవేళ శత్రువుల సైన్యంను 24,000లుగా భావించినచో మదీనా సైనికుల సంఖ్యను కేవలం 1500లుగా

మాత్రమే భావించవలసి ఉంటుంది. " **(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 267-268)** ఎందుకనగా వీరిలో చాలా బలహీనులు ఉన్నారు.

మొత్తానికి అవిశ్వాసులు తమ యుద్ధ సంకల్పంతో ముందుకు కదిలారు. ఆ సమాచారం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కూడ చేరసాగింది. ఆ సమయంలో హుజూర్ (స) ఖందకంను త్రవ్వాలి అని నిర్ణయించుకున్నారు. ఈ వివరాలు ఇలా ఉన్నాయి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏర్పాటు చేసిన గూడచార వ్యవస్థ శత్రువుల కుట్రలు, కుతంత్రాలను గమనిస్తూనే ఉన్నది. నలువైపుల నుండి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం అందుతూనే ఉన్నది. ఖురైష్ మరియు యూదుల భయంకరమైన ఎత్తుగడల వార్తలు మదీనాకు కూడ చేరుకుంటున్నాయి. ఈ క్రమంలో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తనుచరులను సమావేశపరిచారు. వారికి శత్రువుల దుశ్చర్యలను గూర్చి వివరించారు. ఆపై మదీనా నుండి బయటికి వెళ్ళి యుద్ధం చేద్దామా? లేక మదీనాలో ఉండి యుద్ధం చేద్దామా? అని సలహాలు అడిగారు. చాలా పెద్ద శత్రుసైన్యం, అతి పెద్ద యుద్ధనైపుణ్యం గల సైన్యంను ఎదుర్కోవలసి ఉన్నందున ఎక్కువ మంది నుండి మదీనాలో ఉండే వారిని ఎదురించినచో బాగుంటుంది అని సలహాలు ఇచ్చారు. కథనాల దృష్ట్యా చూసినచో హజ్రత్ సల్మాన్ రజి ఇచ్చిన సలహా కూడ ఇక్కడ ప్రాముఖ్యతను చాటుకున్నది. వారు ఖందకంను త్రవ్వనట్ట సలహాను ఇచ్చారు. ఈ క్రమంలోనే వారు ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ ! మా ఫారసీ దేశంలో అశ్వధళ సైన్యంకు భయపడినచో మేము ఖందకాలను త్రవ్వుతాము. అనగా గుర్రపు సైన్యం వచ్చినచో ఆ సైన్యం ముందుకు రాకుండా పెద్ద పెద్ద ఖందకాలను త్రవ్వుతాము. అందువలన అవి ఆ ఖందకాలను దాటి రాలేకపోతుంటాయి. ఈ సలహా అందరికి నచ్చింది. కావున ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో ఉంటూ శత్రువులను ఎదుర్కొవాలని నిశ్చయించుకున్నారు. అదే విధముగా ఖందకాలను త్రవ్వాలని ఆదేశించారు.

మరికొన్ని జీవిత చరిత్ర పుస్తకాల ద్వారా తెలియునదేమనగా ఖందకం త్రవ్వే నిర్ణయం కేవలం హజ్రత్ సల్మాన్ ఫారిసీ రజియల్లాహు తాలా అన్హు గారి సలహా మేరకే కాకుండా అల్లాహ్ తాలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు దైవవాణి ద్వారా తెలపడం వలన ఆదేశించారని గలదు. ఎందుకనగా అరబ్ ప్రజలకు ఇదొక నూతన విధానం. పైగా శత్రువులను ఎదుర్కొనుటకు ఖందకాలను ఏ విధముగా త్రవ్వాలో వారికి తెలియదు. మొత్తానికి ఈ విధముగా పేర్కొన్నారు. అబూ సుఫ్యాన్ సైన్యబలం ఉందనే అహంకారపు మత్తులో తమ వీరసైనికులను తీసుకోని మదీనాపై దాడిచేయుటకు వస్తున్న క్రమంలో ఎక్కడకూడ మదీనా వారు వారిని ఎదుర్కొవడానికి ప్రయత్నించిన లేదా ఎక్కడైన ఇస్లామీయ సైన్యం కనిపించిన దాఖలాలు లేకపోవడంతో అతడు తన సైనిక బలాన్ని చూసి ఇంకా విర్రవీగిపోతూ, ఈ రోజు మదీనా వారిని తన నుండి ఎవరు కాపాడలేరు అని భావించసాగాడు.నీ క్రమంలోనే అతడు ఇలా అన్నాడు. ఇక నేను మదీనాను నాశనం చేసిన తరువాతే నేను వెళ్ళుతాను. మదీనా మార్గంలో ఎక్కడ కూడ అతనికి ఎలాంటి ఆటంకం గాని, ఎదరుదాడి గాని లేకపోవడం అతని అహం మరియు పొగరు ఇంకా రెట్టింపు అయినాయి. కాని తన అశ్వధళ సైన్యంతో వేగంగా మదీనా సమీపంనకు చేరుకునే సరికి 5 కిలోమీటర్ల పొడువైన, 8 ఫీట్లలోతైన, వెడల్పైన ఖంధకాన్ని చూసేసరికి దిక్కుతోచక ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఆ ఖందకము చాలా లోతుగా, వెడల్పుగా ఉండడం వలన గుర్రాలు దానిపై నుండి దూకలేక పోయాయి. కావున శత్రువులు ఆ ఖందకాన్ని దాటలేక పోవడంతో తీవ్రమైన ఆగ్రహం మరియు ఏమి చేయలేని నిస్సహాయ స్థితి, గర్వం, పొగరులతో కూడిన భావాలతో అక్కడి నుండి ఒక లేఖను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు పంపించాడు. అందులో ఇలా వ్రాసాడు. లాత్, హుజ్జా, ఇసాఫ్, హుబుల్ ల ప్రమాణం! నేను నా సైన్యంతో వచ్చాను. మీ నామరూపాలు లేకుండా చేసిన తరువాతనే నేను ఇక్కడి నుండి తిరిగి వెళ్ళుదామని వచ్చాను. కాని ఇక్కడికి వచ్చి చూసినచో మీరు మాతో యుద్ధం చేయడానికి భయపడుతున్నట్లుగా అర్ధమవుతుంది. అందుకే మీరు మీ చుట్టు ప్రక్కల పెద్ద ఖందకాన్ని తవ్రుకున్నారు. మీకు ఇలాంటి యుద్ధ విధానంను గూర్చి నేర్పిన వారో ఎవరు నాకు తెలిసినచో ఎంత బాగుండేది!. ఒకవేళ మేము తిరిగి వెళ్ళినా కూడ మరల ఏదో ఒక రోజున ఉహద్ నాటి యుద్ధ పరిస్థితిని సృష్టిస్తాము, ఆ రోజున మేము మీ మహిళలను కూడ ఊచకోత కోస్తాము. ఇలాంటి లేఖను అతడు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు పంపించాడు.

అందుకు సమాధానంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబూ సుఫ్యాన్‌కు ఇలా వ్రాసి పంపించారు: నీ లేఖ అందినది. నీవు మొదటి నుండి అల్లాహ్‌కు వ్యతిరేకముగా పొగరుబోతు తనంను ప్రదర్శిస్తున్నావవని నాకు తెలుసు. ఇక నీవు మదీనాపై నీ వీరసైన్యంతో దాడి చేయు విషయాన్ని గూర్చి వ్రాసావు కదా!. అందులో మా నామరూపాలు లేకుండా చేస్తానని గట్టి కంకణం కట్టుకున్నట్లుగా వ్రాసావు. కాని అల్లాహ్ తెల్పిన వ్యూహమే నీ దుష్ట సంకల్పనకు ఆటంకగా నిలిచింది. అందుకే నీకు అవకాశం లభించలేదు. మరల ఇలా వ్రాసారు. అతడు తన ఉచితమైన తీర్మాణంను ఆచరించును అనగా అల్లాహ్ తాలా తన సంకల్పాన్ని తానే నెరవేర్చును. అప్పుడు మీరు మీ లాత్, ఉజ్జాలను కూడ మర్చిపోతారు. ఇక ఖందకం త్రవ్వే సలహా ఎవరు ఇచ్చారు? అని అడిగావు కదా!, అయితే వినూ **ఫ ఇన్నల్లాహ అల్‌హమినీ జాలిక** ఈ విధానంను అల్లాహ్ తాలాయే నాకు తెల్పినాడు. ఎప్పుడైతే మీలో మరియు మీ సన్నిహితులలో కోపతాపాలు మిన్నంటాయో అప్పుడే అల్లాహ్: తాలా నాకు ఈ విషయాన్ని తెలియజేశాడు. వినూ! ఆ తరువాత హుజూర్ (స) ఇలా వ్రాసారు. వినూ! చివరికి అల్లాహ్ తాలాయే మమ్ములను విజేయులను చేయును. ఓ గాలిబ్ వంశపు మూర్ఖులారా! మీ లాత్, ఉజ్జా, ఇసాఫ్, నాయిల, హుబుల్ ముక్కలు ముక్కలు అయ్యే ఒక రోజు తప్పకుండ వస్తుంది. ఆ రోజు మీకు ఈ విషయాలన్నియు గుర్తుకు వస్తాయి. "

**(సుబూలుల్ హుదా, సంపుటి 5, పేజి 364, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (ఖాతమున్నబియ్యీన్ రచయిత అబూ జుహర సంపుటి 2, పేజి 942, అల్ మోఅతమిరుల్ ఆలమీ)( సహీ మిన్ సీరతున్నబీఉల్ అఅజమ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 10, పేజి 197 అల్ మర్కజుల్ ఇస్లామీ లిల్ దరాసతు బేరూత్ 2006)**

కావున ఇక్కడ ఎంతో స్పష్టముగా విజయం మమ్ములనే వరిస్తుంది అని వ్రాసారు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ లేఖ ద్వార ఎంతో స్పష్టముగా తెలియు విషయమేమనగా మొత్తానికి హజ్రత్ సల్మాన్ ఫారసీ రజి సలహా ఇచ్చి ఉండవచ్చును కాని అందుకు అనుగుణముగా నడుచుకోవడానికి అల్లాహ్ తాలాయే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అనుమతిని ఇచ్చి ఉండవచ్చును. అల్లాహ్‌యే బాగుగా ఎరుగును. మొత్తానికి వారు రజి సలహా ఇచ్చారు. మరోవైపు అల్లాహ్ తాలా కూడ హుజూర్ (స)కు ఎలా అనుసరించాలి అనే విషయాన్ని తెలియజేశాడు. మిగిలిన వివరాలను వచ్చే జుమా ప్రసంగంలో తెలియజేస్తాను.

ప్రస్తుత రోజులలో పాకిస్తాన్ అహ్మదీయుల కోసం ప్రత్యేకముగా దుఆలు చేయండి. పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయులు కూడ స్వయముగా తమ కోసం దుఆలు చేయండి. దాన ధర్మాలు చేయండి. అల్లాహ్ తాలా వారిని ఎల్లవేళల కాపాడును గాకా!. వ్యతిరేకుల దుష్టత్వాల నుండి వారిని కాపాడుగాకా! దుష్టుల దుశ్చర్యలను వారిపైనే త్రిప్పి వేయును గాకా!. అదే విధముగా ప్రపంచ శాంతి భద్రతల కోసం కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా ఈ ప్రపంచాన్ని అల్లరులు, అలజడుల నుండి కాపాడును గాకా!.

**(అల్ ఫజల్ ఇంటర్నేషనల్, 27 సెప్టెంబర్ 2024, పేజి 2-5)**

---

**(10వ పేజి తరువాత)** ఆ తరువాత హుజూర్ (స) తమ చుట్టు ప్రక్కలకు చూశారు. ఆపై పిలిచారు. ఓ అన్సార్ మరియు ముహాజిర్లకు చెందిన బృంధ సభ్యులారా! జాబిర్ మన కోసం భోజనం ఏర్పాటు చేశాడు, రండి భోజనం చేద్దాం!. ఆ పిలుపు వలన ఆకలితో ఉన్నటు వంటి సుమారు వెయ్యి మంది సహాబాలు హుజూర్ (స) తో పాటు బయలుదేరినారు. హుజూర్ (స) జాబిర్ రజి తో ఇలా అన్నారు. నీవు త్వరత్వరగా వెళ్ళి, నేను వచ్చే వరకు పొయ్యి మీది నుండి కూర దేగును క్రిందికి దించవద్దని, రొట్టెలు చేయవద్దని నీ భార్యకు చెప్పుము' అని అన్నారు. జాబిర్ రజి త్వరగా ఇంటికి వెళ్ళి తన భార్యకు విషయాన్ని తెలిపాడు. పాపం ఆ భార్య ' భోజనం కొంతమందికి సరిపడ మాత్రమే ఉన్నది, కాని ప్రజలు మాత్రం ఎక్కువగా వస్తున్నారు, ఇప్పుడు ఏమి చేయాలి? అని తీవ్ర ఆందోళనకు గురైనది. కాని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి చేరుకోని ఎంతో నిశ్చింతగా దేగులో ఉన్నటు వంటి కూర మరియు పిండిపై దుఆ చేశారు. ఆపై ఇలా అన్నారు. ఇప్పుడు రొట్టెలు చేయడం మొదలు పెట్టండి అని అన్నారు. ఆ తరువాత హుజూర్ (స) నెమ్మది నెమ్మదిగా భోజనం వడ్డించారు. జాబిర్ రజి మరల ఇలా తెలిపారు. నా ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి ఆ అల్లాహ్ ప్రమాణం! ఆ కొద్దిపాటి అహారంతోనే అందరు తృప్తిగా భోజనం చేశారు. అయినా కూడ ఇంకా కూరతో ఉన్నటు వంటి దేగు మొదట్లో ఉన్నట్లుగానే ఉన్నది, పిండి కూడ అలాగే రొట్టెల కోసం ఉన్నది. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు. ఎం.ఏ పేజి 578)**

అహజాబ్ యుద్ధానికి చెందిన మిగిలిన విషయాలు తరువాత ప్రస్తావించుతాను. ఇన్షాఅల్లాహ్. దుఆల వైపు ప్రేరేపించుతున్నాను. అల్లాహ్ తాలా మన విశ్వాసాలను పటిష్టం చేయుగాకా! ప్రతి చోట, ప్రతి దేశంలో ఉన్నటు వంటి అహ్మదీయులు, బంగ్లాదేశ్‌లో, పాకిస్తాన్‌లో, ఇతర ప్రాంతాలలో ఉన్నటు వంటి అహ్మదీయులను అన్ని రకాల ఆపదల నుండి కాపాడుగాకా!. ప్రపంచం అగ్ని గుండంలోకి దూకబోతుంది. చాలా వేగంగా దూకుటకు ప్రయత్నిస్తుంది. ఈ ప్రయత్నాల నుండి అల్లాహ్‌యే ప్రపంచాన్ని కాపాడుగాకా!. అల్లాహ్‌యే కరుణించు గాకా!.

అల్లాహ్‌తాలాయే సర్వశక్తివంతుడు, ఒకవేళ ఇప్పటికైన ప్రజలు తమను తాము సంస్కరించుకొనుటకు ప్రయత్నించినచో అల్లాహ్ తాలా వారిని ఆపదల నుండి కాపాడుతాడు. వారికి వివేకం, విజ్ఞానంను అల్లాహ్‌యే ప్రసాదించుగాకా!.

**(అల్ ఫజల్ ఇంటర్నేషనల్, 4 అక్టోబర్ 2024, పేజి 2-6)**

# జుమా ప్రసంగము

మొదటి సారి మెరుపు మెరిసినప్పుడు నాకు హీరా మరియు కిస్రాకు చెందిన రాజ భవనాలను చూపించడం జరిగింది. ఆ సమయంలో జిబ్రాయీల్ నాతో మీ సమాజీకులు ఈ రాజభవనాలను జయించెదరు అని పలికాడు.

రెండవ సారి మెరుపు మెరిసినప్పుడు రోమన్ సామ్రాజ్యానికి చెందిన ఎరుపు రంగు కోటలు నాకు చూపించబడ్డాయి. ఆ సమయంలో జిబ్రాయిల్ నాతో మీ సమాజీకులు ఈ కోటలను జయిస్తారు అని పలికాడు.

మూడవ సారి మెరుపు మెరిసినప్పుడు సన్ఆ ప్రాంతానికి చెందిన రాజ మందిరాలు నాకు చూపించబడ్డాయి. ఆ సమయంలో జిబ్రాయిల్ నాతో మీ సమాజీకులు ఈ రాజమందిరాలను జయించెదరు అని పలికాడు. కావున మీకు అభినందనలు. అప్పుడు అందరు అల్ హందులిల్లాహ్. సత్యమైన వాగ్దానం అని పలికారు.

ఖందకం త్రవ్వుచున్న సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా పాల్గొనడం మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దుఆల శుభముల వలన అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్‌లు తమ ఆకలి, దప్పికలను, బాధలను కష్టాలను పూర్తిగా మర్చిపోయారు.

అహజాబ్ యుద్ధం కొరకు ఖందకం త్రవ్వడం మరియు ఆ సమయంలో ఎదురైన కొన్ని మహత్యములు.

అహ్మదీయుల విశ్వాస పటిష్టతకు మరియు ప్రపంచ పరిస్థితులు సాధారణముగా మారుటకు దుఆల ప్రేరణ.

అల్లాహ్‌తాలాయే సర్వశక్తివంతుడు, ఒకవేళ ఇప్పటికైన ప్రజలు తమను తాము సంస్కరించుకొనుటకు ప్రయత్నించినచో అల్లాహ్ తాలా వారిని ఆపదల నుండి కాపాడుతాడు. వారికి వివేకం, విజ్ఞానంను అల్లాహ్‌యే ప్రసాదించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 13 సెప్టెంబర్ 2024, ( 13 తబూఖ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

గత జుమా ప్రసంగంలో ఖైబర్‌కు చెందిన యూదులు ఏ విధముగా వాగ్దాన భంగానికి మరియు ఈర్షకు పాల్పడినారో, ముసల్మానులపై దాడి చేసి, వారిని అంతం చేయడానికి అవిశ్వాసులు ఏ విధముగా సైన్యంను తయారు చేసుకున్నారో అనే అంశాలపై అహజాబ్ యుద్ధ ప్రస్తావన కొనసాగింది. అట్టి యుద్ధపు మరికొన్ని వివరాలు చారిత్రక గ్రంథాలలో ఈ విధముగా గలవు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సులైత్ మరియు సఫ్యాన్ బిన్ ఔఫ్ అస్లమీలను సైన్యంను గూర్చి సమాచారమును తెలుసుకోని రమ్మని పంపారు. వీరు ఇరువురు బయలుదేరినారు. అలా వీరు **బయిదా** అనే ప్రాంతానికి చేరుకున్నారు. ఈ బయిదా అనే ప్రాంతం మక్కా మరియు మదీనాల మధ్యలో జుల్ హులైఫా నుండి కొంత ముందుకు వెళ్ళినచో మైదానంగా ఉంటుంది. ఈ జుల్ హులైఫా కూడ మదీనా నుండి 6,7 మైళ్ళ దూరంలో ఉన్నది. మొత్తానికి వీరి ఇరువురిని అబూ సుఫ్యాన్‌కు చెందిన అశ్వధళ సైనికులు చూశారు. శత్రువులు వారిని గుర్తు పట్టారు. కావున వారు ఇరువురు పోరాడుతూ అమరులైనారు. వారి ఇరువురిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకరావడం జరిగింది. తరువాత వారిని ఒకే సమాధిలో ఖననం చేశారు. మరల ఇలా పేర్కొన్నారు. ఖందకంను త్రవ్వాలని తీర్మాణించుకున్నప్పుడు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ గుర్రంపై స్వారి చేస్తూ ముందుకు వెళ్ళారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు చాలా మంది ముహాజిర్లు మరియు అన్సారులు కూడ ఉన్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిం సైనికుల కోసం ఒక స్థావరాన్ని అన్వేషించసాగారు. ఈ క్రమంలో సలఅ అనే కొండ ముందు భాగం చాలా సురక్షితమైనదిగా కనిపించింది. అదే విధముగా మజాజ్ నుండి జుబాబ్ వరకు , జుబాబ్ నుండి రాతిజ్ వరకు ఖందకాన్ని త్రవ్వాలని నిశ్చయించుకున్నారు. ఈ మజాజ్ అనేది మదీనాలో ఉన్నటు వంటి సలఅ కొండలకు సమీపంలో ఉన్నటు వంటి ప్రాంతం. జుబాబ్ అనేది మదీనాకు అతిసమీపంలో ఉన్నటువంటి ఒక పెద్ద కొండ పేరు. రాతిజ్ అనేది మదీనాకు చెందిన కోటలలోని ఒక కోట పేరు. ఈ కోట యూదులది. అంతేగాకా ఈ జుబాబ్ అనే కొండకు కూడ తూర్పు దిక్కున మరొక చిన్నపాటి కొండ ఉండేది అని కూడ పేర్కొన్నారు. మొత్తానికి ఆ రోజు నుండి ఖందకం త్రవ్వే కార్యక్రమము ప్రారంభించబడింది. ముసల్మానులు బనూ ఖురైజా వారి నుండి త్రవ్వే సామాగ్రిని, అనగా గడ్డపార, పార, పెద్ద పెద్ద గొడ్డల్లను, తట్టలు వంటి సామాగ్రిని తీసుకున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖందకం యొక్క కొంత భాగపు నలుమూలలను నిర్ధేశించి ఒక్కొక్క తెగవారికి త్రవ్వుతకు అప్పగించేవారు. హుజూర్ (స) అనుచరులను 10 మంది చొప్పున ఒక బృంధంగా ఏర్పాటు చేసేవారు. ఈ ప్రతి 10 మంది అనుచరుల కోసం సుమారు 40 గజాల భాగాన్ని తవ్వ్రుటకు అప్పగించేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖందకం త్రవ్వడంలో స్వయముగా పాల్గొన్నారు. మట్టిని తమ వీపుపై మోసారు. ఫలితముగా హుజూర్ (స) వీపు మరియు కడుపు భాగం మట్టి రేణువులతో నిండిపోయింది. ఒక ముస్లిం బృంధం తమ వంతు పనిని పూర్తి చేసినచో ఇతరులకు సహాయం చేసేవారు. అలా ఖందకం మొత్తం త్రవ్వడం జరిగింది. ఒక బృంధం తమ పనిని పూర్తి చేసినచో కూర్చోలేదు. తమ మిత్రులకు సహాయం అందించుటకు చేరుకున్నారు. ఖందకాన్ని త్రవ్వుటకు ఏ ముస్లిం కూడ వెనకడుగు వేయలేదు. హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజికు తట్టలు దొరకనప్పుడు తమ దుప్పటులను పరిచి వాటితో మట్టిని ఎత్తిపోశారు. దుప్పటిలో మట్టిని నింపి, ఆ మట్టిని బయటికి తీసుకెళ్ళి పారబోసేవారు. **(సుబూలుల్ హుదా, వర్రిషాద్, సంపుటి 4, పేజి 364-365, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (ఫ్రాంగ్ సీరత్ పేజి 105, 125, 129, 265, జవార్ అకాడమీ కరాచి) (కులాసతుల్ వఫా, బలఖ్బార్**

**దారుల్ ముస్తఫా పేజ్ 553-554, మక్తబల్ ఇల్మియతు మదీనా మునవ్వరా)**

ఈ వివరములను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా తెలిపారు: " ఇంత పెద్ద సైన్యం కదలికలను అవిశ్వాసులు గోప్యంగా దాచలేక పోయారు. పైగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గూడాచార వ్యవస్థ కూడ చాలా పకడ్బందిగా కొనసాగేది. ఈ క్రమంలోనే ఖురైష్ యొక్క సైన్యం మక్కా నుండి బయలు దేరిన విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసి పోయింది. కావున వెంటనే అనుచరులను పిలిపించి యుద్ధంను గూర్చి సలహాలు సంప్రదింపులు జరిపారు. ఈ క్రమంలో ఈరాన్‌కు చెందిన ఒక ప్రముఖ అనుచరుడు సల్మాన్ ఫారసీ రజి కూడ ఆ సలహాలో పాల్గొన్నారు. ......... సల్మాన్ ఫారసీ రజికు ఫారసీయేతర సైనికులతో యుద్ధం చేసే విధానం తెలిసినందున " అనగా అరబ్బేతరుల యుద్ధం చేసే విధానం పట్ల అవగాహన ఉన్నది కావున. " అసురక్షితమైన మదీనా ప్రాంతంలో పొడువైన, లోతైన మరియు వెడల్పు ఖందకాలను త్రవ్వి తమను తాము రక్షించుకోవచ్చును అని సలహా ఇచ్చారు. ఖందకం త్రవ్వే ఆలోచన అరబ్బులకు పూర్తిగా నూతనమైనది. అరబ్బీయేతరులు ఈ యుద్ధ విధానంను పాటించి సాధారణముగా విజయాన్ని పొందేవారని తెలుసుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఈ సలహాను ఆమోదించారు. "

హుజూర్ (స)కు అల్లాహ్ తాలా ఈ విధానంను గూర్చి తెల్పినట్లుగా గత జుమా ప్రసంగంలో ప్రస్తావించడం జరిగింది. మొత్తానికి ఇలా వ్రాసారు: " వాస్తవానికి మదీనా నగరం మూడు వైపుల నుండి చాల వరకు సురక్షితముగా ఉన్నది. అనగా క్రమబద్ధమైన భవన నిర్మాణాలు, గోడలు, దట్టమైన చెట్లు, మట్టి దిబ్బలు వరుసగా ఉండడం వలన ఈ దిశలల నుండి శత్రువులు అకస్మత్తుగా దాడి చేయలేరు. కేవలం సిరియావైపు ఉన్న భాగంలో నుండి మాత్రమే శత్రువులకు మూకుమ్మడిగా మదీనాపై దాడి చేయుటకు అవకాశం గలదు. అందువలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ అసురక్షిత ప్రాంతంలో ఖందకంను త్రవ్వమని ఆదేశించారు. అంతేగాకా హుజూర్ (స) స్వయముగా తమ పర్యవేక్షణలో పనిని ప్రారంభించి, నలువైపుల 10, 10 చేతుల భాగాన్ని అనగా 15, 15 ఫీట్ల భాగానికి గుర్తుపెట్టి, వాటిని 10, 10 మంది అనుచరులలో పంచిపెట్టారు. ఆ బృంధాలలో సల్మాన్ ఫారసీ రజి ఏ బృంధంలోకి వెళ్ళుతారు అని అందరు ఆసక్తిగా చూడసాగారు. " ప్రతి బృంధం సల్మాన్ ఫారసి రజి తమ భాగంలో రావాలని చూసేవారు. " వారు ముహాజిర్లలో పరిగణించబడుతారా? లేక ఇస్లాం రావడానికి ముందే మదీనాకు వచ్చి స్థిరపడినందున అన్సారులలో పరిగణించదుతారా? అని కూడ చూడసాగారు. అంతేగాకుండా ఈ నూతన యుద్ధ విధానానికి సల్మాన్ రజి కారకుడు కూడ. పైగా వారు ఒక అనుభవజ్ఞులు, వయస్సు పైబడిన్నప్పటికి యువకుల వలే దృఢముగా ఉన్నారు. కావున ప్రతి బృంధం వారిని తమ సభ్యుడిగా చేర్చుకోవాలను కుంటుంది. చివరికి ఈ ఆకాంక్ష ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నది. హుజూర్ (స) సభ్యుల అభిప్రాయాలను కూడ విన్నారు." ఇరుపక్షాల వారు చెప్పిన మాటలను, చేసిన వాగ్దానాలను విన్నారు. ఆ తరువాత " చిరునవ్వు చిందించి ఇలా అన్నారు. సల్మాన్ రెండు వర్గాలకు చెందినవాడు కాదు." అనగా వారు రజి ముహాజిరు కాదు, అన్సార్ కాదు. " నిజానికి సల్మాన్ మిన్నా అహ్‌లల్ బయితి అని పలికారు. " అనగా సల్మాన్ నా కుటుంబ సభ్యులలో పరిగణించదును. " అప్పటి నుండి సల్మాన్ రజి గారికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుటుంబ సభ్యుడిగా పరిగణించబడు గొప్ప భాగ్యము లభించినది. "

మొత్తానికి ఖందకం త్రవ్వాలనే గట్టి నిర్ణయం తీసుకున్న తరువాత అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్‌లు కూలీల దుస్తులు ధరించి, మైదానంలోకి చేరుకున్నారు. ఖందకం త్రవ్వడం అంత సులువైన పని కాదు. " చాలా కష్టతరమైన పని. " పైగా అది చలి కాలం. అందువలన ఆ రోజులలో అనుచరులు తీవ్ర ఇబ్బందులకు గురైనారు. ఆ రోజులలో వారి వ్యాపార కార్యక్రమాలు పూర్తిగా మూతపడ్డాయి. కావున రోజువారి సంపాదనతో జీవితం గడిపేవారి సంఖ్య అనుచరులలో చాలా ఎక్కువగానే ఉండెను. " ఏ రోజు చేసిన పనితో ఆ రోజు వారి కుటుంబం జీవనం కొనసాగించేది. " అలాంటి వారు ఆ రోజులలో ఆకలి దప్పికలను భరించవలసి వచ్చింది. మరో విషయమేమనగా, అనుచరుల వద్ద సేవకులు, బానిసలు ఉండేవారు కాదు కావున అనుచరులే స్వయముగా తమ చేతులతో తాము పని చేసేవారు. 10, 10 మందితో ఏర్పాటు చేసిన బృంధ సభ్యులు తమకు అప్పగించిన పనిని కొందరు పలుగుతో త్రవ్వేవారు, మరి కొందరు పారతో మట్టిని ఎత్తిపోసేవారు. కొందరు రాళ్ళను తట్టలలో ఎత్తి భుజాన మోసుకెళ్ళేవారు. ఆపై బయట పారబోసేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అధిక సమయాన్ని ఖందకం త్రవ్వే ప్రాంతంలోనే గడిపేవారు. కొన్ని సార్లు అనుచరులతో కలిసి త్రవ్వేవారు, కొన్ని సార్లు మట్టిని ఎత్తిపోసేవారు."

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 574-575)**

ఖందకం త్రవ్వే సమయంలో ఉత్సాహంను నింపడానికి పద్యాలు పాడేవారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధముగా గలవు. సుహైల్ బిన్ సఅద్ మరియు అనస్ రజిలు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా వద్దకు వచ్చారు. ఆ సమయంలో మేము ఖందకాన్ని త్రవ్వుచున్నాము. మా భుజాలపై మట్టిని ఎత్తిబయట పోస్తున్నాము. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మా కష్టాన్ని మరియు ఆకలిని చూసి ఇలా పలికారు.

**అల్లాహుమ్మా లా అయిష ఇలల్లా అయషుల్ ఆఖిరహ్**
**ఫఘ్‌ఫిరిల్ అన్‌సార వల్ ముహాజిరహు**

అనగా ఓ అల్లాహ్! భోగభాగ్యాలు అంటే కేవలం పరలోకానికి చెందిన భోగభాగ్యాలే సత్యమైనవి. కావున నీవు అన్సారులకు మరియు ముహాజిర్లలకు అనుగ్రహించుము. అందుకు అనుచరులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కు సమాధానంగా ఇలా పలికారు.

**నహనుల్లజీన బాయఊ ముహమ్మదా**
**అలల్ జిహాది మా బఖీనా అబదా**

అనగా ప్రాణాలు ఉన్నంత వరకు జిహాద్ చేస్తామని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసిన వారము మేము.

హజ్రత్ బరాఅ బిన్ ఆజిబ్ రజి ఇలా తెలిపారు. ఖందకం రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మట్టి ఎత్తిపోస్తుండగా నేను చూశాను. ఆ దుమ్ము ధూళి వలన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శరీరపు తెలుపు దనం కనిపించకుండ పోయింది. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇబ్నే రవాహా పద్యాన్ని పాడుచుండగా నేను విన్నాను.

**వల్లాహి లౌలా మాహ్‌తదైనా**
**వలా తసద్దఖ్‌నా వలా సల్లయినా**
**ఫఅన్‌జిలన్ సకీనతన్ ఆలైనా**
**వసబ్బితిల్ అఖ్‌దామ ఇన్ లా ఖీనా**
**వల్ ముష్‌రికూన ఖద్ బఘౌ అలైనా**
**ఇజా అరాదూ ఫిత్‌నతన్ అబైయినా**

అనగా ఓ మా అల్లాహ్! ఒకవేళ నీ దయానుగ్రహాలు లేనిచో మాకు సన్మార్గమే లభించేది కాదు. మేము దాన ధర్మాలు మరియు నీ ఆరాధనలు చేయుటకు అర్హులమయ్యే వారమే కాదు. కావున ఓ అల్లాహ్! నీవే మమ్ములకు ఈస్థాయికి తీసుక వచ్చావు కావున , ఇక నీవే మమ్ము ఈ కష్టాల సమయంలో మా మనస్సులో మనశ్శాంతిని కల్పించుము. ఒకవేళ శత్రువులతో పోరాడవలసి వచ్చినచో మమ్ములను పటిష్టముగా నిలబెట్టుము. వీరు మాపై దాడులు చేస్తూ, దౌర్జన్యంకు పాల్పడు తున్నారు. మమ్ములను మా ధర్మం నుండి దూరం చేయాలనేదే వారి ఉద్దేశం. కాని ఓ అల్లాహ్! నీ అనుగ్రహంతో మేము ఈ స్థితిలో ఉన్నాము. కావున ఒకవేళ వారు మమ్ములను మా ధర్మం నుండి దూరం చేయుటకు ఏదైన ఎత్తుగడ వేసినచో దానిని దూరం నుండే తిరస్కరించువారలుగా మమ్ములను అనుగ్రహించుము. వారి విపత్తుకు గురి కాకుండా ఉండాలనుకుంటున్నాము. ఈ క్రమంలో అబయినా అబయినా అనే పదాన్ని హుజూర్ (స) గట్టిగా చదివేవారు. మరొక కథనములో ఈ పద్యపు చివరి పదాలను బిగ్గరగా చదివారని గలదు.

మొత్తానికి ఖందకం త్రవ్వడంచాలా కష్టమైన పని. ఇతర అనుచరుల వలే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఖందకాన్ని త్రవ్వడంలో పాల్గొన్నారు. అప్పుడప్పుడు పలుగుతో త్రవ్వేవారు, అప్పుడప్పుడు పారతో మట్టి ఎత్తేవారు. కొన్ని సార్లు తట్టల ద్వారా మట్టిని బయటికి మోసేవారు. ఒకరోజు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బాగా అలసిపోయారు. అందువలన కొద్దిసేపు కూర్చున్నారు. అలా కూర్చున్న సమయంలోనే కుడివైపు ఉన్నటు వంటి రాతిబండను ఆనుకొని కూర్చోగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నిద్రపట్టింది. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తల వైపు నిలబడి అటుగా వచ్చేవారిని, పోయేవారిని రాకుండా చూసేవారు. ఎందుకనగా అలకిడి వలన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మెలుకువ రావచ్చును. కొంత సమయం తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మెలుకున్నారు. త్వరగా లేచి నిలబడి ఇలా అడిగారు. మీరు నన్ను ఎందుకు మెలుకొలుపలేదు?. నేను నిద్ర పోతున్నప్పుడు ఎందుకు నిద్రనుండి లేపలేదు?.ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పెద్ద సుత్తిని తీసుకొని నేలను కొట్టారు. అనగా మరల పనిని ప్రారంభించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొనడం వలన మరియు హుజూర్ (స) గారి దుఆల శుభములతో అనుచరులు తమ బాధలను, దు:ఖాలను పూర్తిగా మర్చిపోయేవారు. ఒకవైపు సంస్కారవంతమైన పద్యాలు పాడుకునేవారు. మరోవైపు అప్పుడప్పుడు చిన్నపాటి హాస్యకథనాలు చెప్పుకునేవారు. ఈ క్రమంలోనే ఒకసారి హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి బాల్యంలో ఉన్నందున ఖందకం త్రవ్వుచూ, త్రవ్వుచూ ఖందకంలోనే నిద్రపోయారు. వారి మిత్రుడు ఒకరు వారి పలుగును తీసుకొని దాచి పెట్టాడు. వారు నిద్ర నుండి మెలుకొని చూడగా వారి సామాగ్రి లేకుండెను. అందువలన ఆందోళనకు గురైనారు. వారి ఇతర మిత్రులు వారి అన్వేషణను చూసి నవ్వుకోసాగారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగానే హుజూర్ (స) హజ్రత్ జైద్ రజితో ఇలా అన్నారు. ఓ బాలుడా! ఇతరులు నీ సామాగ్రిని తీసుకవెళ్ళే విధముగా నీవు నిద్రపోయావా?. మరొక కథనము ప్రకారం హుజూర్ సల్లల్లాహు

అలైహి వసల్లం స్వయముగా హజ్రత్ జైద్ రజి వద్దకు వెళ్ళారు. చిరునవ్వు చిందిస్తూ ఇలా అన్నారు. **యా అబారు ఖాదిన్!** ఓ నిద్రలో మునిగిపోయిన వాడా!. మొత్తానికి ఇలాంటి ఆటపట్టింపు పనులను కూడ సున్నితముగా సరిచేసేవారు. మరల ఇలా అడిగారు జైద్ సామాగ్రిని గురించి ఎవరికి తెలుసు?. అందుకు ఒక వ్యక్తి హుజూర్ ! అతని సామాగ్రి నా వద్ద ఉన్నది. నేనే అక్కడి నుండి తీసాను అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు. ఇలా ఆయుధాలను, పనిముట్లను తీసి ఏ ముసల్మానుడిని కూడ అలా ఆందోళనకు గురి చేయకూడదు.

**(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 420)(సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పేజి 365-367, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (ఇమ్తిఅల్ అసమాఅ సంపుటి 1, పేజి 227, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

అనుచరులు నిరంతరం రాత్రింభవళ్ళు కష్టపడడం వలన మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దుఆ శుభముల వలన ఈ ఖందకం పూర్తి అయినది. ముసల్మానులు ఖందకాన్ని త్రవ్వి దానిని పటిష్టముగా చేసినారు. ఖందకం ఎన్ని రోజులలో త్రవ్వారు? అనే విషయాన్ని చూసినట్లయితే కొన్ని కథనాలలో, 6 రోజులు, 10 రోజులు, 15 రోజులు, 20 రోజులు, ఒక నెల రోజుల సమయం పట్టింది అని పేర్కొన్నారు. 15 రోజుల నుండి నెల రోజుల సమయం పట్టింది అనే కథనాలను ఎక్కువ ఆమోధయోగ్యముగా తీసుకోవడం జరిగింది.

**(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 422, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

ఈ ఖంధకం పొడువు సుమారుగా 6వేల గజాలు లేదా మూడున్నర మైళ్ళ దూరంగా, వెడల్పు 9 చేతులు, లోతు 7 చేతులుగా పేర్కొనడం జరిగింది. ఒక చేయి ఒక ఫీటున్నర ఉంటుంది. ఈ విధముగా చూసినచో వెడల్పు 13 నుండి 14 ఫీట్లు, లోతును చూసినచో 10 నుండి 11 ఫీట్లు ఉంటుందని చెప్పవచ్చును.

**(ఇట్లస్ సీరతున్నబ్వి (స) పేజి 278, ప్రచురణ దారుస్సలాం)(ఘజ్వా అహజాబ్, రచయిత ముహమ్మద్ అహ్మద్ బాషీమ్ల్, పేజి 171, నఫీస్ అకాడమీ కరాచి) (సహీ మన్ సీరతున్నబియుల్ అజీమ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 10, పేజి 208, అల్ మర్కజుల్ ఇస్లామీ లిద్దరాసాతు)**

ఇంత పొడవైన, వెడల్పైన ఖందకం చాలా శతబ్దాల వరకు సురక్షితముగానే ఉన్నది. కాని బత్హాన్ లోయకు చెందిన వర్షపు నీరు నిరంతరం ప్రవహించడం వలన మరియు అంచులను కోయడం వలన ఆ ఖందకం నెమ్మది నెమ్మదిగా కనుమరుగైపోయింది. బత్హాన్ అనే లోయ మదీనాకు చెందిన మూడు ప్రముఖ లోయలలో ఒకటి. మిగిలిన రెండు లోయల పేర్లు అఖీఖ్ మరియు ఖనాత్‌లు.

**(ప్రాంగ్ సీరత్ పేజి 58-59 జవారీ అకాడమీ కరాచీ)**

అటు ఇటు వెళ్ళడం కోసం దారిని ఏర్పాటు చేయుటకై ఆ ఖందకానికి చెందిన కొంత భాగాన్ని కొందరు ప్రజలు పూడ్చారు. మిగిలిన భాగాన్ని బత్హాన్ లోయ నుండి వచ్చి ప్రవాహం మరియు బురదా నింపాయి. వర్షం కురిసినప్పుడు వర్షపు నీటితో పాటు మట్టికూడ కొట్టుక వస్తుంది. అలా కొట్టుక వచ్చిన మట్టి ఆ ఖందకంలో నిల్వఉండిపోయేది. అలా నెమ్మది నెమ్మదిగా ఆ ఖందకం పూడ్చబడింది. ఆరవ శతబ్ధనకు చెందిన  మదీనా చరిత్ర కారులు హాఫిజ్ ఇబ్నే నజ్జార్ ఇలా వ్రాసారు. ఇక ఖందకం విషయానికి వచ్చినచో నేటి కూడ ఆ ఖందకం మా కన్నుల ముందు ప్రత్యక్ష సాక్షముగానే ఉన్నది. ప్రస్తుతం ఆ ఖందకం ఒక వరద ప్రవాహపు కాలువ రూపాన్ని ఎంచుకున్నది. ఆ ఖందకపు గోడలు చాలా ప్రాంతాలలో కూలిపోయాయి. అసంఖ్యాకమైన ఖర్జూరపు చెట్లు ఆ ఖందకములో మొలకెత్తాయి అని వ్రాసారు. అదే విధముగా 9వ శతాబ్ధపు రచయిత ఇలా వ్రాసాడు: నేడు చూసినచో ఆ ఖందకపు ఆనవాళ్ళు ఏ మాత్రం కనిపించడం లేదు. 600ల సంవత్సరాల వరకు ఈ ఖందకపు ఆనవాళ్ళు మిగిలి ఉన్నాయి. కాని 9వ శతబ్ధాపు రచయిత ఖందకపు ఆనవాళ్ళు లేవు, కాని ఆ ఖందకపు గుర్తులు  బత్హాన్ లోయకు చెందిన కాలువ ఆధారముగా చెప్పవచ్చును. అనగా ఆ ప్రాంతంలో ఇప్పుడు ఒక నదీకి చెందిన కాలువ ప్రవహిస్తుంది.

**(జుస్తజూయే మదీనా, పేజి 405, ఓరియంటల్ పబ్లికేషన్, పాకిస్తాన్)**

మరల ఇలా వ్రాయబడింది. మొత్తానికి ఆ రోజులలో మదీనా ప్రజలు భయం, ఆందోళనలు, ఆవేధన, చింతనలతో జీవించసాగారు. కపట విశ్వాసులు యుద్ధంలో పాల్గొంటామని వచ్చినట్లు వచ్చి, మరల తమతమ ఇళ్ళకు, గుడారాలకు వెళ్ళిపోసాగారు. అయినా కూడ సహబాలు (అనుచరులు) చూపిన ఉత్సాహం, ఉద్వేగం ఎంతో అధ్భుతం. పిల్లలు, మహిళలు కూడ సహబాలకు తోడుగా, నీడగా నిలుస్తూ వారికి ధైర్యాన్ని, సహాయాన్ని అందించడంలో ముందు ఉన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర సతీమణులు కూడ ఈ భయంకర స్థితిలో ఎంతో దృఢ సంకల్పంతో, ధైర్యంతో, పురుషుల వలే దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా నిలబడ్డారు. ఖందకం మదీనా నగరం అవతల త్రవ్వుచున్నారు. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కువ సమయం, ఎక్కువ రోజులు అక్కడే ఉండేవారు. ఆ సమయంలో మదీనాలో ఉన్నటు వంటి పిల్లలు, మహిళలలను మదీనాలో ఉన్నటు వంటి కట్టుదిట్టమైన కోటలోకి మార్చబడ్డారు. అందువలన కొన్ని హజ్రత్ ఆయిషా రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చేవారు, కొన్ని రోజులు ఉండి తిరిగి వెళ్ళిపోయేవారు. ఆ తరువాత హజ్రత్ ఉమ్మే సల్మా రజి వచ్చి కొన్ని రోజులు ఉండేవారు. ఆ తరువాత హజ్రత్ జైనబ్ రజి కూడ వచ్చి కొన్ని రోజులు ఉండేవారు. మిగిలిన పవిత్ర సతీమణులు బనూ హారిస్ తెగకు చెందిన కట్టుదిట్టమైన కోటలో సురక్షితముగా ఉన్నారు. కొన్ని కథనాలలో పవిత్ర సతీమణులు బనూ జురైఖ్‌కు చెందిన కోట నసర్‌లో ఉండేవారు అని పేర్కొనబడింది. మరికొన్ని కథనాలలో పవిత్ర సతీమణులు ఫారిగ్ అనే కోటలో ఉన్నట్లు పేర్కొనబడింది. వివిధ కథనాలు ఉన్నాయి. ఫారిగ్ అనే కోట మదీనాకు చెందిన హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ రజి గారి కోట.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 367, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (ఫ్రాంగ్ సీరత్, పేజి 223, జవార్ అకాడమీ కరాచి)**

ఖందకం త్రవ్వే సమయంతో కొన్ని మహత్యములు జరిగాయి. వాటిలో ఖందకం త్రవ్వే సమయంలో ఒక రాతి దిబ్బ పగలకపోవడంకు చెందిన ఘటన గలదు. కథనములో ఇలా గలదు. ఖందకం త్రవ్వుచున్న సమయంలో ఒక బండరాయి వచ్చింది. సహబాలు ఎంత ప్రయత్నించిన ఆ బండరాయి పగలలేదు. వారు సుత్తేలతో కొట్టి కొట్టి అలసిపోయారు. చివరికి వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇలా విన్నవించుకున్నారు. అప్పుడు హుజూర్ (స) సుత్తేను తీసుకున్నారు. ఆ బండరాయిని కొట్టారు. ఆ రాయి ఇసుక రేణువుల వలే విచ్చుక పోయింది. మరొక కథనములో ఈ విధముగా గలు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీటిని త్రెప్పించారు. ఆ నీటిలో తమ శుభప్రదమైన ఉమ్మును కలిపారు. ఆ తరువాత హుజూర్ (స) అల్లాహ్ తాలాతో దుఆ చేశారు. ఆ తరువాత ఆ నీటిని బండరాయిపై పోసారు. ఆ సమయంలో అక్కడ ఉన్నటు వంటి కొందరు అనుచరులు ఈ విధముగా పేర్కొన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యంతో అవతరింపజేసిన ఆ అల్లాహ్ ప్రమాణం!. ఆ నీటిని చల్లడంతోనే ఆ బండరాయి మొత్తని నేల వలే మారిపోయింది.

**(సీరతుల్ హలబియ్యా సంపుటి 2, పేజి 420, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

సామ్రాజ్యములను అందించు  శుభవార్తల ఘటన రెండవది. ఆ రెండవ ఘటన ఇలా పేర్కొనబడింది. మొదటి ఘటనలో నీటిని పోసిన వృత్తాంతం ఉన్నది. కాని రెండవ ఘటనలో సామ్రాజ్యములను అందించబడునట్టి శుభవార్తలు ఉన్నాయి. వాటిని గూర్చి ఇలా లిఖించబడింది. ఇది వేరొక సందర్భములో చోటు చేసుకున్న ఘటన. హజ్రత్ సల్మాన్ ఫారిసీ రజి ఒక బండరాయిని పగల గొట్టడానికి ప్రయత్నించారు కాని అది పగలలేదు. అందువలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సల్మాన్ ఫారసీ రజి నుండి సుత్తెను తీసుకోని ఆ బండరాయిని కొట్టారు. దాని నుండి ఒక మెరుపు మెరిసింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం  అల్లాహు అక్బర్ అని పలికారు. ఫలితముగా ఆ బండరాయికి చెందిన కొంత భాగం పగిలిపోయింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండవ సారి కొట్టారు. అప్పుడు కూడ మెరుపు మెరిసింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహు అక్బర్ అని పలికారు. ఫలితముగా ఆ బండరాయికి చెందిన మరికొంత భాగం పగిలిపోయింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడవ సారి ఆ బంధరాయిని కోట్టరు. అప్పుడు కూడ మెరుపు మెరిసింది. ఆ మెరుపును చూసి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహు అక్బర్ అని పలికారు. ఈ సారి ఆ బండరాయి మిగిలిన భాగం కూడ పగిలిపోయింది. సహబాలు (అనుచరులు ) కూడ ప్రతి సారి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అల్లాహ్ అక్బర్ అని పలికేవారు. హజ్రత్ సల్మాన్ ఫారసీ రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కనే ఉన్నారు. కావున వారు ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి  మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



అలైహి వసల్లం! మీరు సుత్తెతో బండరాయిని కొట్టినప్పుడు ఆ బండరాయినుండి ఒక మెరుపు వచ్చేది. దానిని చూసి మీరు అల్లాహు అక్బర్ అని పలికేవారు. ఎందుకు? అని అడిగారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం " ఓ సల్మాన్! నీవు కూడ ఆ మెరుపును చూశావా? అని అడిగారు. అందుకు వారు " ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును, నేను కూడ చూశాను " అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. మొదటి సారి మెరుపు మెరిసినప్పుడు నాకు హీరా మరియు కిస్రాకు చెందిన రాజ భవనాలను చూపించడం జరిగింది. ఆ సమయంలో జిబ్రాయీల్ నాతో మీ సమాజీకులు ఈ రాజభవనాలను జయించెదరు అని పలికాడు. రెండవ సారి మెరుపు మెరిసినప్పుడు రోమన్ సామ్రాజ్యానికి చెందిన ఎరుపు రంగు కోటలు నాకు చూపించబడ్డాయి. ఆ సమయంలో జిబ్రాయిల్ నాతో మీ సమాజీకులు ఈ కోటలను జయిస్తారు అని పలికాడు. మూడవ సారి మెరుపు మెరిసినప్పుడు సన్ఆ ప్రాంతానికి చెందిన రాజ మందిరాలు నాకు చూపించబడ్డాయి. ఆ సమయంలో జిబ్రాయిల్ నాతో మీ సమాజీకులు ఈ రాజమందిరాలను జయించెదరు అని పలికాడు. కావున మీకు అభినందనలు. అప్పుడు అందరు అల్ హందులిల్లాహ్. సత్యమైన వాగ్దానం అని పలికారు. అల్లాహ్ తాలా కష్టకాలం తరువాత మనకు సహాయం అందిచు వాగ్ధానం చేశాడు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఫారిస్‌కు చెందిన రాజభవనాలకు చెందిన గుర్తులను సల్మాన్ ఫారసీ రజికు వివరించారు. అప్పుడు సల్మాన్ ఫారసీ రజి ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు సత్యం పలికారు. నిజంగా ఆభవనాలు గుర్తులు అలాగే ఉన్నాయి అన్నారు. అనగా ఏయే గుర్తులను హుజూర్ (స) తెలిపారో ఆయా గుర్తులను హ్రజత్ సల్మాన్ రజి వాటిని బలపరిచారు. ఆపై ఇలా అన్నారు. మీరు సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశహరులే అని నేను సాక్ష్యమిస్తున్నాను.

ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇలా తెలిపారు. ఓ సల్మాన్! ఈ విజయాలను అల్లాహ్ తాలా నా తరువాత మీకు అనుగ్రహించును. సిరియాను జయించడం జరుగుతుంది. హర్ఖిల్ తన రాజ్యపు చివరి సరిహద్దు వరకు పారిపోవును. మీరు ఆ సిరియా రాజ్యాన్ని జయించెదరు. మీతో ఎవరు తగాద, వాగ్వివాదంలు చేయరు. ఈ తూర్పు రాజ్యంను మీరు జయించెదరు, కిస్రా హత్యచేయబడును. అతని తరువాత మరెవరు కిస్రా కాలేడు. ఈ మాటలు (భవిష్యవాణులను ) విన్న తరువాత కపట విశ్వాసులు హేళనచేయ సాగారు. చరిత్ర కారులు ఈ విధముగా లిఖించారు. కష్టకాలం, నిస్సహాయ స్థితి, భయం, ఆందోళనలు కల్గినటు వంటి అట్టి పరిస్థితులలో ఇంత వైభవమైన శు భవార్త. నిజానికి బాహ్యముగా చూసినచో సాధ్యంకాదనిపించే విధముగా ఉన్నప్పటికి విశ్వాసుల విశ్వాసం అట్టి శుభవార్త వలన ఇంకా పటిష్టమైనది. వారి ఉత్సహం ఇంకా పెరిగిపోయింది. కాని కపట విశ్వాసులు మాత్రం హేళన చేయసాగారు. కపట విశ్వాసులు ఇలా అన్నారు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మదీనాలో ఉండి హీరాకు చెందిన భవనాలను, కిస్రాకు చెందిన నగరాన్ని చూస్తున్నట్లుగా, వాటిని జయించినట్లుగా తెల్పుచున్నాడు. నిజానికి ఇప్పుడు మిమ్ములను చూసినచో మిమ్ములను మీరు కాపాడుకోవడానికి మీరు ఖందకం త్రవ్వుకుంటున్నారు. ఇక్కడి నుండి బయటికి వెళ్ళుటకు, కనీసం మీ కాలకృత్యాలను తీర్చుకోవడానికి వెళ్ళుటకు కూడ మీకు సామార్థ్యం లేదు. ఆ సమయంలో కపట విశ్వాసుల హేళనను గూర్చి అల్లాహ్ తాలా ఈ సూక్తిలో ఈ విధముగా తెలియజేశాడు. **వ ఇజ్ యఖూలుల్ మునాఫిఖూన వల్లజీన ఫీ ఖులూబిహిం మ్మరజున్ మ్మా వఅదనా ల్లాహు వ రసూలుహూ ఇల్లా ఘురూర (అహ్‌జాబ్: 13)** అనగా కపట విశ్వాసులు మరియు మనోరోగమునకు గురైనవారు ఇలా పలికినారు. మమ్ములను అల్లాహ్ మరియు అతని ప్రవక్త మోసం చేస్తున్నారు తప్ప వాగ్దానం చేయడం లేదు. కాని చూసేవారు తరువాత కాలంలో చూశారు. కొన్ని సంవత్సరాలలోనే హ్రజత్ అబూబకర్ రజి మరియు హ్రజత్ ఉమర్ రజి గారి ఖిలాఫత్ కాలంలోనే ఈ నగరాలు, భవనాలు అన్నింటిని జయించడం జరిగింది. ఈ నిస్సహాయ, నిరుపేద విశ్వాసులు ఆయా భవనాలకు వారసులైనారు. హ్రజత్ సల్మాన్ ఫారసీ రజి ఇలా తెలిపారు. నేను ఆ విజయాలన్నింటిని చూశాను. "


**(అల్ ఇక్తిఫా, సంపుటి 1, పేజి 422)(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 368, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

బండరాయిని పగల గొట్టునట్టి ఘటనలను గూర్చి మరియు వెలువడిన మహత్యములను గూర్చి హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి గారు కూడ తమదైన శైలిలో ఇలా పేర్కొన్నారు. " ఆకలి దప్పికలతో కూడిన నిస్సహాయ స్థితిలో ఖందకం త్రవ్వుచుండగా ఒకచోట ఒక పెద్ద బండరాయి అడ్డువచ్చింది. ఎంత ప్రయత్నించినప్పటికి అది పగలడం లేదు. సహబాలను చూసినచో వారు మూడు రోజుల నుండి ఆకలి దప్పికలతో ఉన్నందున నిర్జీవుల వలె మిగిలిపోయారు. చివరికి విసిగిపోయి వారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. ఆపై ఒక బండరాయి అడ్డువచ్చింది. ఎంత ప్రయత్నించిన పగలడం లేదు అని విన్నవించుకున్నారు. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిస్థితి కూడ సహబాల వలె ఉండెను. ఆకలికి తట్టుకోలేక కొన్ని రాళ్ళను తమ కడుపుకు కట్టుకున్నారు. అయినా కూడ హుజూర్ (స) వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఒక పెద్ద సుత్తెను తీసుకున్నారు. అల్లాహ్ పేరును ఉచ్చరిస్తూ ఆ బండరాయిని కొట్టారు. ఇనుప సుత్తె తగలడంతోనే ఆ బండరాయి నుండి ఒక మెరుపు మెరిసింది. అప్పుడు హుజూర్ (స) అల్లాహ్ అక్బర్ అని గట్టిగా పలికారు. ఆపై ఇలా అన్నారు. నాకు సిరియా సామ్రాజ్యానికి చెందిన తాళం చెవులు ఇవ్వబడ్డాయి. అల్లాహ్ ప్రమాణం! ఈ సమయంలో సిరియాకు చెందిన ఎరుపు రంగు భవనాలు నా కన్నుల ముందు కదలాడుతున్నాయి. మొత్తానికి ఆ దెబ్బతో ఆ బండ రాయి కొంత వరకు పగిలింది. రెండవసారి హుజూర్ (స) మరల అల్లాహ్ పేరును ఉచ్చరిస్తూ ఆ బండరాయిని కొట్టారు. మరల ఒక మెరుపు మెరిసింది. అప్పుడు కూడ హుజూర్ (స) అల్లాహ్ అక్బర్ అని గట్టిగా పలికారు. ఆపై ఇలా అన్నారు. ఈ సారి నాకు ఈరాన్ సామ్రాజ్యానికి చెందిన తాళం చెవులు అందించబడ్డాయి. ఆ నగరాలకు చెందిన తెల్లటి భవనాలు నా కన్నుల ముందు కదలాడుతున్నాయి. ఈ సారి కూడ ఆ బండ రాయి కొంత మేరకు పగిలిపోయింది. మూడవ సారి మరల హుజూర్ (స) అల్లాహ్ పేరు ఉచ్చరిస్తూ ఆ బండరాయిని కొట్టారు. దాని వలన మరల ఒక మెరుపు మెరిసింది. అప్పుడు కూడ హుజూర్ (స) అల్లాహు అక్బర్ అని పలికారు. ఆ తరువాత ఇలా అన్నారు. ఈ సారి నాకు యమన్ రాజ్యానికి చెందిన తాళం చెవులు ఇవ్వబడ్డాయి. అల్లాహ్ ప్రమాణం! సన్ఆకు చెందిన భవనాల గుమ్మములు నా కన్నుల ముందు కదలాడుతున్నాయి. ఈ సారి ఆ బండ రాయి పూర్తిగా పగిలి పోయి క్రిందపడిపోయింది. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతిసారి గట్టిగా అల్లాహు అక్బర్ అని పలికారు. ఆ తరువాత సహబాలు ఏమైందని అడిగి తెలుసుకోగా హుజూర్ (స) వారికి తమ దివ్వసప్నమును గూర్చి తెలియజేశారు. ముసల్మానులు అట్టి తాత్కాలిక అవరోదము తరువాత మరల తమ తమ పనులలో నిమగ్నమైపోయారు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ దృశ్యాలను దివ్వ స్వప్నాల ద్వారా చూశారు. ఒక విధముగా చూసినచో అట్టి క్లిష్టమైన సమయంలో అల్లాహ్ తాలా ముసల్మానులకు భవిష్యత్తులో లభించే విజయాలను గూర్చి, సిరి సంపదలనుగూర్చి చూపించి సహబాల ఆశయాలలో నూతన ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని నింపాడు. కాని బాహ్యాపరమైన పరిస్థితులను చూసినచో ఆ సమయంలో చాలా క్లిష్టపరిస్థితులు, బాధకరమైన పరిస్థితులు ఎదుర్కొనుచున్నారు. మరోవైపు మదీనాకు చెందిన కపట విశ్వాసులు ఈ వాగ్దానాలను విన్న తరువాత ముసల్మానులకు ఇంటి నుండి బయటికి వెళ్ళుటకు ధైర్యం లేదు. కాని ఖైసర్ మరియు కిస్రాలకు చెందిన సామ్రాజ్యాలను జయించిన కలలు చూస్తున్నారు అని హేళన చేయడం ప్రారంభించారు. కాని ఈ అనుగ్రహాలన్నియు ముసల్మానులకు వర్తింపజేయాలని అల్లాహ్ సంకల్పించు కున్నందున, ఈ వాగ్దానాలు తమతమ సమయంలో అనగా కొన్ని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితపు చివరి కాలంలో మరియు కొన్ని హుజూర్ (స) గారి ఖలీఫాల కాలంలో పూర్తిగావించబడి ముసల్మానుల విశ్వాస అభ్యున్నతికి, పటిష్టతలకు కారణమైనాయి. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి. ఎం.ఏ పేజి 577-578)**

హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి కూడ ఈ ఘటనను గూర్చి ఇలా పేర్కొన్నారు. " ఖందకం త్రవ్వుచున్న సమయంలో భూమిలో నుండి ఒక పెద్ద బండరాయి బయట పడింది. ప్రజలు ఎంత ప్రయత్నించినా కూడ అది పగలలేదు. సహబాలు ఈ విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశారు. ఫలితముగా హుజూర్ (స) ఆ ప్రాంతానికి చేరుకన్నారు. తమ చేతితో పెద్ద సుత్తెను పట్టుకోని బలంగా ఆ బండరాయిని కొట్టారు. ఆ సుత్తె తగలడంతోనే ఆ బండరాయిలో నుండి ఒక మెరుపు వచ్చింది. అందుకు హుజూర్ (స) అల్లాహు అక్బర్ అని పలికారు. మరల హుజూర్ (స) సుత్తెతో బండరాయిని కొట్టారు. ఈ సారి కూడ

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

ఒక మెరుపు వచ్చింది. మరల హుజూర్ (స) అల్లాహ్ అక్బర్ అని పలికారు. మరల హుజూర్ (స) మూడవసారి సుత్తేతో బండరాయిని కొట్టారు. మరల ఆ బండరాయి నుండి ఒక మెరుపు వచ్చింది. అప్పుడు కూడ హుజూర్ (స) అల్లాహు అక్బర్ అని పలికారు. సహబాలు (అనుచరులు) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా అడిగారు. ఓ రసూలుల్లాహ్ (స)! మీరు మూడు సార్లు అల్లాహ్ అక్బర్ అని ఎందుకు పలికారు?. హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చారు. సుత్తెతో బండరాయిని కొట్టినప్పుడు మూడు సార్లు మెరుపు మెరిసింది. ఆ మూడు మెరుపులలో అల్లాహ్ తాలా ఇస్లాంకు భవిష్యత్తులో లభించబోయే విజయాలను నాకు చూపించాడు. మొదటి మెరుపులో నాకు సిరియాకు చెందిన ఖైసర్ సామ్రాజ్యపు రాజభవనాలను చూపించి, వాటి తాళం చెవులు నాకు అందించడం జరిగింది. రెండవసారి మెరుపులో మదాయిన్‌కు చెందిన తెల్లటి భవనాలను నాకు చూపించి, ఈరాన్ సామ్రాజ్యానికి చెందిన తాళం చెవులు నాకు అందించడం జరిగింది. మూడవసారి మెరుపులో నాకు సన్ఆ రాజ్యానికి చెందిన గుమ్మముల చూపించి యమన్ సామ్రాజ్యపు తాళం చెవులను అందించడం జరిగింది. కావున మీరు అల్లాహ్ వాగ్దానాలపై నమ్మకాన్ని పెంచుకోండి. శత్రువు మిమ్ములను ఏమి చేయలేడు.”

**(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 269)**

ఖందకం త్రవ్వునట్టి రోజులలో వెలువడిన మహత్యములలో మరొక మహత్యం అహారం సంవృద్ధి చెందునట్టి మహత్యం. అహారం సంవృద్ధి చెందిన మహత్యలు ఇంకా ఉన్నాయి కాని ఈ మహత్యం మాత్రం హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి వంటలు వండడం మరియు అందులో సంవృద్ధి చెందడంను గూర్చి గలదు.

ఆ వివరాలను చూసినచో హజ్రత్ జాబిర్ రజి ఆ రోజులలో ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర ఆకలి వలన తమ కడుపు రాళ్ళను కట్టుకోవడాన్ని చూశారు. మరోవైపు అనుచరులు కూడ మూడు రోజులుగా అక్కడే ఉన్నారు. ఈ మూడు రోజులు ఏమి తినుబండారపు రుచిని కూడ చూడలేదు. అనగా మూడు రోజులుగా ఆకలితోనే ఉన్నారు. జాబిర్ రజి ఇలా తెలిపారు. ఇంటికి వెళ్ళివస్తాను అని నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుమతి అడిగాను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు అనుమతిని ఇచ్చారు. నేను ఇంటికి చేరుకోని నా భార్యను “ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా ఆకలితో ఉండడాన్ని నేను చూశాను. తట్టుకోలేక పోయాను. మన ఇంట్లో ఏమైనా అహారం ఉన్నదా? ” అని అడిగాను. అందుకు నా భార్య “ ఒక సాఅ ‘అనగా సుమారు 2 కిలోల 500 గ్రాముల జొన్న పిండి ఉన్నది. ఒక మేక ఉన్నది ” అని చెప్పి జొన్న పిండి ఉన్నటు వంటి గిన్నేను నాకు చూపించింది. మరల ఇలా తెలిపారు. నేను ఆ మేకను కోసి, మాంసాన్ని ఒక దేగులో వేశాను. నా భార్య పిండిని కలిపి సిద్ధం చేసింది. ఆ తరువాత నా భార్య నాతో ఇలా అన్నది. అహారం తక్కువగా ఉన్నది, కావున నెమ్మదిగా నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విషయాన్ని తెలియజేయుము. అంతేగాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరుల ముందు నా పరువు పోయే పని చేయవద్దు. అనగా ప్రజలు ఎక్కువైనచో, అహారం సరిపోదు. మరల ఇలా తెలిపారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని నెమ్మదిగా ఇలా విన్నవించుకున్నాను. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మా వద్ద కొంచమే అహారం ఉన్నది. కావున మీరు మరియు మీ అత్యంత సన్నిహితులు ఒకరు ఇద్దరు ఇంటికి రండి!. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ వ్రేళ్ళను నా వ్రేళ్ళతో కలుపు ఎంత అహారం ఉన్నది? అని అడిగారు. అందుకు నేను ఇంత అహారం ఉన్నదని చేతితో సైగా చేసి చూపాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అలాగైనచో చాలా ఎక్కువనే ఉన్నది, సరిపడునంత ఉన్నది అని అన్నారు. ఆపై నీవు వెంటనే మీ ఇంటికి వెళ్ళి నీ భార్యతో నేను వచ్చేంత వరకు పొయ్యిపై నుండి కూర దేగును క్రిందికి దించవద్దని, రొట్టలు చేయడం మొదలు పెట్టకని చెప్పుము అని నాతో అన్నారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా పిలిచారు. ఓ ఖందకం త్రవ్వుచున్నవారా! జాబిర్ మీ కోసం భోజన ఏర్పాటు చేశాడు. రండి!. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరి కంటే ముందు నడుస్తూ బయలుదేరినారు. అప్పుడు నాకు ఎంత సిగ్గు వేసిందనగా, ఆ సిగ్గు అల్లాహ్‌కే బాగా తెలుసు. నేను మనస్సులో ఇలా ఆలోచించాను. చాలా మంది వస్తున్నారు. రెండున్నర కిలోల జొన్న పిండి మరియు ఒక మేక ఇంత మందికి ఎలా సరిపోతుంది. ఇది తప్పకుండా అవమానమే అని నేను ఆలోచించాను. నేను ఇంటికి వెళ్ళి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్ మరియు అన్సార్ సహబాలను వెంటబెట్టుకోని ఇంటికి చేరుకోవడానికి ముందే ఇలా వస్తున్నారు అని నేను జరిగిన విషయాన్ని మొత్తం నా భార్యకు చెప్పాను. అందుకు నా భార్య! నీకు ఏమైంది?. నేను నెమ్మదిగా చెప్పమని నీకు చెప్పాను కదా? నీవు ఏమి చేశావు? అని అన్నది. అందుకు భర్త నీవు చెప్పినట్లుగానే నేను చేశాను అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు భార్య ప్రజలందరిని నీవు అహ్వానించావా? లేక రూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలిచారా? అని అడిగింది. అందుకు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలిచారు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు విశ్వాసం, నమ్మకం, స్వచ్ఛత కల్గిన ఆ భార్య అలాగైనచో చింతించవలసిన అవసరం లేదు, అల్లాహ్ మరియు అతని ప్రవక్తకే బాగా తెలుసు, ఇక చింతించవలసిన అవసరం ఏమి లేదు అని సమాధానం ఇచ్చింది. ఆ మహిళ యొక్క విశ్వాసం ఇది. ఆ సమయంలో తన భర్త విశ్వాసం, నమ్మకం కంటే ఎక్కువ ప్రదర్శించింది. జాబిర్ రజి ఇలా తెలిపారు. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ఇంటికి వచ్చారు. ఆపై 10, 10 మంది ఇంట్లోకి రండి అని పిలిచారు. అనగా అక్కడికి వచ్చినటు వంటి ప్రజలను 10,10 మందిని ఒక బృంధముగా విభజించారు. జాబిర్‌రజి గారి భార్య పిండిని తీసుకవచ్చింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ నోటి లాలజలంను ఆ పిండిలో కలిపారు. ఆపై సంవృద్ధి కొరకు దుఆ చేశారు. ఆ తరువాత కూర ఉన్నటు వంటి దేగులో కూడ తమ శుభప్రదమైన లాలజలంను కలిపారు. ఆపై సంవృద్ధి కొరకు దుఆ చేశారు. ఆ తరువాత రొట్టెలు చేయండి, కూరను వడ్డించండి, వెంటనే కూరపై మూతలు పెట్టి ఉంచండి అని, ఆ తరువాత తందూరీ నుండి రొట్టెలు తీయండి. వాటిని కూడ కప్పిఉంచండి అని మాతో అన్నారు. మేము అలాగే చేశాము. మేము కూరను వడ్డించేవారము, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దేగును కప్పివేసేవారు. ఆ తరువాత మరల మూత తీసి చూడగా అందులో మొదట ఉన్నంత కూరనే కనిపించేది. ఆ తరువాత తందూరీ నుండి రొట్టెలు బయటికి తీసి కప్పిపుచ్చేవారము. వాటిలో కూడ ఎలాంటి తగ్గుదలను చూడలేదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం రొట్టెలను ముక్కలుగా చేసి వాటిపై కూరను వేసి అనుచరులకు అందించేవారు. అలా ఒక బృంధం తృప్తిగా తిన్న తరువాత వారిని పంపించేవారు, రెండవ బృంధాన్ని పిలిచేవారు. అలా వేలాది మంది భోజనం చేశారు. ఆ తరువాత అందరు వెళ్ళిపోయారు. మా దేగు మొదట ఉడుకుతున్నట్లు గానే ఉడకసాగింది. మా పిండి మొదట్లో ఉన్నంతనే ఉన్నది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. మీరు కూడ తినండి మరియు ప్రజలకు పంపించండి. ఎందుకనగా ప్రజలు చాలా ఆకలితో ఉన్నారు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 369, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(లుఘతుల్ హదీస్ సంపుటి 2, పేజి 648)**

ఈ ఘటననే హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి గారు ఇలా పేర్కొన్నారు: “ ఒక స్వచ్ఛత గల అనుచరుడు జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి గారు ఆకలి వలన హుజూర్ (స) గారి ముఖములో బలహీనత మరియు నిస్సహాయతను చూసి తన ఇంటికి వెళ్ళుటకు అనుమతిని తీసుకున్నారు. ఇంటికి చేరుకోని తన భార్యతో “ ఆకలి వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బాధపడుతున్నట్లుగా తెలుస్తుంది. మన ఇంట్లో తినడానికి ఏమైన ఉన్నదా? అని అడిగారు. అందుకు ఆమే కొంత పిండి మరియు ఒక మేక ఉన్నదని సమాధానం ఇచ్చింది. జాబిర్ రజి ఇలా తెలిపారు. అప్పుడు నేను ఆ మేకను కోసాను. పిండిని కలిపాను. ఆపై నా భార్యతో నీవు వంటలు వండుము. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకోని ఇంటికి రమ్మని ఆహ్వానిస్తాను అని అన్నాను. అందుకు నా భార్య నాతో చూడు! భోజనం తక్కువగా ఉన్నది, ఎక్కువ మందిని తీసుకవచ్చి నా పరువు తీయవద్దు అని అన్నది. మరల జాబిర్ రజి ఇలా తెలిపారు. నేను వెళ్ళాను. నెమ్మదిగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నాను. ఓ రసూలుల్లాహ్! మా ఇంట్లో కొంచెం పిండి, ఒక మేక ఉన్నది. వాటితో భోజనం సిద్ధం చేయమని నేను నా భార్యకు చెప్పి వచ్చాను. మీరు మీ కొద్ది మంది అనుచరులతో కలిసి మా ఇంటికి రండి!. భోజనం చేయండి!. అందుకు హుజూర్ (స) భోజనం ఎంత ఉన్నది? అని అడిగారు. బదులుగా నేను ఇంత ఉన్నది అని చూపించాను. అందుకు హుజూర్ (స) చాలా ఎక్కువగానే ఉన్నది. సరిపోతుంది అని అన్నారు. **(5వ పేజిలో )**

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

# సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఉనికిని విశ్వసించడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు ఆశీర్వాదాలు....

గౌరవనీయులైన సభాధ్యక్షుల వారు, వేదికపై ఉన్న పెద్దలు మరియు శ్రోతలందరికి అస్సలాము అలైహికుం......

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో మానవ జన్మ యొక్క ఉద్దేశ్యాన్ని **వమా ఖలఖ్‌తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లి యఅబుదూన్** (జ్జారియాత్:57) అనగా మేము మానవులను మరియు జిన్నాతులను నన్ను ఆరాధించాలనే ఉద్దేశ్యంతోనే సృష్టించడం జరిగింది అని తెలిపాడు.

ఒకచోట ఇలా తెలిపాడు. **అల్లజి ఖలఖల్ మౌత వల్ హయత లి యబ్‌లువకుం అయ్యుకుం అహ్సను అమలా** (అల్ ములుక్: 3) అనగా అల్లాహ్ తాలాయే మరణాన్ని మరియు జీవితాన్ని సృష్టించిన వాడు. తద్వారా మీలో ఎవరు ప్రవర్తనలొఉత్తమమైన వారు అని అతను మిమ్మల్ని పరీక్షించ దలచాడు.

మరల ఇలాఅన్నాడు. **ఇన్నా హదైనాహు స్సబీల ఇమ్మా షాకిరన్ వ ఇమ్మా కఫూర** (సూరఅద్దుహర్ (76)" అనగా నిశ్చయముగా మేము వారికి సన్మార్గమునకు చెందిన మార్గదర్శకము చేశాము. ఎమైనప్పటికి (వారు) కృతజ్ఞతతో (నడవవచ్చును) లేదా కృతజ్ఞత రహితముగా నడవవచ్చును

మరొక చోట మానవునన్ని హెచ్చిరిస్తూ ఇలా తెలిపాడు. **అఫహసిబద్‌తుమ్ అన్నమా ఖలఖ్‌నాకుం అబసన్ వ్వ అన్నకుం ఇలైనా లా తుర్‌జ ఊన్** (మోమినీన్:116) అల్లాహ్ తాలా మానవ జాతిని ఉద్దేశించి ఇలా తెలిపాడు. మేము మిమ్ములను లక్ష్యరహితముగానే సృష్టించామని, మీరు ఎన్నటికి మా వద్దకు తిరిగి రారు అని మీరు భావిస్తున్నారా?.

పైన పేర్కొనబడిన సూక్తులన్నింటిలో అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా " అతడు మానవులకు సన్మార్గంవైపు మార్గదర్శకం చేసినట్లుగా" తెల్పుచున్నాడు. **ఇమ్మా షాకిరన్ వ్వ ఇమ్మా కఫూర** అనగా అతడు కృతజ్ఞుడైన దాసుడిగా మారి తన జీవితపు ప్రయాణాన్ని కొనసాగిస్తాడా? లేదా కృతజ్ఞత రహితుడై తన జీవితాన్ని కొనసాగిస్తాడా? అనేది ఇక మానవుని ఇష్టం.

కోట్లాది మంది ప్రజలు అల్లాహ్ తాలాకు కృతజ్ఞత వంతులైన దాసులుగా మారి తమ జీవితపు పరమార్థ సాధనవైపు వడివడిగా అడుగులు వేస్తున్నారు. కాని మానవజాతిలో కొంత మంది మాత్రం **కఫూర** అనగా కృతజ్ఞతరహితముగానే అట్టి మార్గంలో జీవనంను కొనసాగిస్తున్నారు. వారు గర్వం, అహంకారంతో కూడిన మార్గంలో నడుస్తూ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఉనికినే తిరస్కరిస్తున్నాడు. ఇలాంటి నాస్తికులకు మరియుకపటులకు సర్వశక్తిమంతుడైన అల్లాహు ఖుర్ఆన్ మజీద్‌లో ఈ విధముగా హెచ్చరించాడు. **వజరబలనా మసలన్‌c వ్వ నసియ ఖల్‌ఖలహు** (యాసీన్:79) మానవుడు మా ఉనికి గురించి మాట్లాడటం ప్రారంభించాడు కాని తన జన్మను మరచిపోతున్నాడు.

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మానవజాతి మొత్తాన్ని ఉద్దేశించి ఇలా తెలిపారు. "తనకంటూ ఒక సృష్టికర్త ఉన్నాడని, అతడు అన్నింటిపై సర్వశక్తిని కల్గియున్నాడని ఇప్పటి వరకు తెలియని మానవుడు ఎంతటి దౌర్భాగ్యుడు. మనస్వర్గం మనదేవుడు, మనఅభిరుచులు మన దేవునిలోఉన్నాయి. ఎందుకంటే మేము అతనిని చూశాము మరియు అతనిలో అన్ని రకాల సౌభాగ్యములు గలవు. ప్రాణమిచ్చి సంపాదించినా ఈసంపదను తీసుకోవడం విలువైనదే, సర్వస్వాన్ని పోగొట్టుకుని సంపాదించినా ఈ ఆణిముత్యంను తప్పక కోనుగోలు చేయవలెను. ఓ అభాగ్యులారా! ఈ నీటి చెలిమవైపు పరుగెత్తండి, అది మీ దాహాన్ని తీరుస్తుంది. ఇది జీవితాన్ని ప్రసాధించు చెలిమ. ఇదే మిమ్ములను కాపాడుతుంది. నేను ఏమి చేయాలి? ఏ విధముగా ఈ శుభవార్తను ప్రజల మనస్సులో నాటదెను. ఇతడే మ ఈ దేవుడు అని ప్రజలకు తెలపడానికి నేను ఏ మద్దెల ద్వారా వీధులలో చాటింపు వేయవలెను. తద్వారా ఆలకించుటకు వారి చెవులు తెరుచుకొనుటకు నేను ఏ ఔషదం ద్వారా వారికి చికిత్స చేయవలెను. "

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పేజి 21)

ప్రియమైన శ్రోతాలారా!. అల్లాహ్‌తాలా ఖుర్ఆన్ మజీద్‌లో అన్ని కాలముల వారికి ఈ విధముగా నచ్చజెప్పినాడు. అనగా వలా యుహీతూన బి షైయిన్ మ్మిన్ ఇల్‌మిహీ ఇల్లా బిమా షాఅ (బఖర: 256) ఓ మానవుడా నీవు అల్లాహ్ విజ్ఞానంను ఏ మాత్రం అంచనా వేయలేవు. కాని అల్లాహ్ తాలా స్వయముగా వ్యక్త పర్చుకున్నదే. అతని అనుగ్రహం లేనిదే నీకు ఏ విషయంను తెలుసుకునే అవకాశం ఏదేని ఆవిష్కరణలు చేయు భాగ్యము లభించదు. అల్లాహ్ తాలా కోరుకున్నచో మాత్రమే సాధ్యమవును.

గత మూడు శతబ్ధాల నుండి అల్లాహ్ తాలా మానవజాతిలో ఒక వర్గానికి చెందిన వారికే పారిశ్రామిక రంగంలో పురోగతిని సాధించు సామర్థ్యాన్ని అందించాడు. కంప్యూటర్ సైన్స్, మెడికల్ సైన్స్ మరియు టెక్నాలేజికి చెందిన ఇతర రంగాలలో కూడ మానవులకు కొంత మేరకు సఫలీకృతమును అందించాడు. ఆయా ఆవిశ్కరణలు మరియు పారిశ్రామిక రంగంలో మానవ జాతికి చెందిన ఒక వర్గానికి ఎంతటి గర్వం ఏర్పడిందనగా వారు ఏకముగా అల్లాహ్ తాలా యొక్క ఉనికినే తిరస్కరించసాగారు.

ఇలాంటి మానవులను ఉద్దేశించి అల్లాహ్ ఈ విధముగా హితోపదేశం చేస్తున్నాడు.

**ఖుల్ హల్ నునబ్బిఉకుం బిల్ అఖ్‌సరీన అఅమాలన్ ం అల్లజీన జల్ల సఅయుహుం ఫిల్ హయాతి ద్దునియా వహుం యహ్‌సబూన అన్నహుం యుహ్‌సినూన సున్‌అ ం ఉలాఇక అల్లజీన కఫరూ బి ఆయాతి రబ్బిహిం వలిఖా ఇహీ ఫహబితత్ అఅమాలుహుం ఫలా నుఖీములహుం యౌమల్ ఖియామతి వజ్‌నా**

(కాహఫ్: 104-106)

ఈ సూక్తులలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ సల్లల్లాహుఅలైహివసల్లం యొక్క మాధ్యమం ద్వారా, ప్రతి స్వచ్ఛమైన ముసల్మానుడికి ఈ సందేశాన్ని అందించడం జరిగింది. అనగా కర్మల ఆధారముగా అందరి కంటే అధికముగా నష్టపడు వారి వార్తను మేము మీకు తెలుపవలెనా? అని అడుగుము. వారి ప్రయత్నములన్నియు ప్రపంచ జీవిత కోరికలో మాయమైనవి. వారు ప్రారిశ్రామిక రంగములో నైపుణ్యమును చూపుచున్నారని వారు భావింతురు. తమ ప్రభువు సంకేతములను, అతని కలయికను నిరాకరించిన వారు వీరే. కనుక వారి కర్మలు వ్యర్థమయ్యేను. పునరుత్థాన దినము మేము వారికెట్టి ప్రాధన్యత నివ్వము.

ఈ సూక్తులలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఇలాంటి దాంబికులు మరియు నాస్తికులు, శాస్త్రవేత్తలు వివిధ రకాల ఆవిష్కరణలు చేసినవారు తమ తమ ఆవిష్కరణల వలన, పరిశోధనల వలన ఎంతటి అహంకారానికి గురైనారు అనగా వారే తమను సర్వంగా భావించుకోసాగారు. కాని అల్లాహ్ తాలా మాత్రం అలాంటి వారికి ప్రళయదినమున ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వబడదని స్పష్టముగా తెల్పుచున్నాడు. ఎందుకనగా వారు ఈ పరిశోధనలన్నింటిని మరియు ఆవిష్కరణలను అల్లాహ్ తాలా అనుగ్రహించిన సామర్థ్యముల మేరకు చేశారు. ఈ ఆవిష్కరణలు, పరిశోధనలు వారి దృష్టిని అల్లాహ్ తాలా వైపు మరల్చుటకు బదులుగా వారిలో అహంకారాన్ని, గర్వాన్ని కల్గింపజేశాయి. ఈ అహంకార పూరిత మానవులకు అందుకు తగిన శిక్ష విధించబడును.

ఇందుకు భిన్నముగా చూసినచో అల్లాహ్ తాలా యొక్క విశ్వాస దాసులు ఎప్పుడు ఏ విధమైన ఆవిష్కరణలు చేసిన వారు ముందుగా అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుతుంటారు. చాలా మంది ముసల్మాను శాస్త్రవేత్తలు ఉదా॥ అల్ హమ్‌యారి, ఇబ్రాహీం అల్ఫజారి ,జాబిర్ బిన్ హయాన్, ముహమ్మద్ అల్ఫజారి, యాకూబ్ బిన్ తారీఖ్, అల్ ఖవారజమి, అబ్దుర్‌హ్మాన్ అస్సూఫీ, ఇబ్నుల్ హైషామ్, అల్ బేరూని, ఇబ్నే సీనా, అబ్దుర్రహ్మాన్ అల్ ఖజీని మరియు ప్రొఫేసర్ డాక్టర్ అబ్దుస్సలాం వంటి శాస్త్రవేత్తలు ఉన్నారు. వీరందరు అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించిన విజ్ఞానం ద్వారా చాలా అవిష్కరణలు చేశారు అనేక ఆవిష్కరణలకు పునాదులు వేశారు. వారు అన్ని రంగాలలో మార్గదర్శకత్వం కోసం సూత్రాలు మరియు చట్టాలను కనుగొన్నారు. వాటి ఆధారంగానే యూరోపియన్ శాస్త్రవేత్తలు మరింత పురోగతి సాధించారు.

ప్రియమైన శ్రోతలారా, మీరువిన్నట్లుగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఉనికిని విశ్వసించడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు ఆశీర్వాదాలు ఏమిటో కూడా ఈప్రసంగంలో వివరించడం నా ఉద్దేశం. ఈ క్రమంలో అల్లాహ్ తాలాయే స్వయముగా ఈ విధముగా తెల్పుచున్నాడు.

**వ ఇన్ త ఉద్దూ నిఅమత అల్లాహి లా తుహ్‌సూహా** (ఇబ్రాహీం: 35) అనగా మీరు అల్లాహ్ ఇచ్చిన ఆశీర్వాదాలు మరియు అనుగ్రహములను లెక్కించాలనుకుంటే, మీరు ఎప్పటికీ చేయలేరు.

వాస్తవంఏమిటంటే, ఒక ̆వ్యక్తి అల్లాహు ను విశ్వసించడం వల్ల కలిగే ప్రయోజనాలను మరియు ఆశీర్వాదాలను లెక్కించాలనుకుంటే, ఏ వ్యక్తికి కూడ లెక్కించే స్థోమత లేదు.

ఈ కొద్ది సమయంలో కొన్ని ఆశీర్వాదాలను గూర్చి వివరిస్తాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఉనికిపై విశ్వాసం మరియు నమ్మకం ఉన్న వ్యక్తి మరియు అతని సూచనల ప్రకారం తన జీవితాన్ని గడిపే వ్యక్తి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తెల్పినట్లుగా అతను మనస్సులో శాంతిని మరియు సంతృప్తిని అనుభవిస్తాడు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. **అల్లజీన ఆమనూ వ తత్‌మ ఇన్ను ఖులూబుహుం బిజిక్‌రిల్లాహి అలా బిజిక్‌రిల్లాహి తత్‌మ ఇన్నుల్ ఖులూబ్** (అర్రాద్:29) అనగా విశ్వసించిన వారి , హృదయాలు అల్లాహ్ స్మరణతో సంతృప్తి చెందుతాయి, వినండి!. హృదయాలు అల్లాహ్ స్మరణతోనే సంతృప్తి చెందుతాయి మరియు వారు అల్లాహ్ యొక్క ప్రతి అభిష్టానికి సంతృప్తి చెందుతారు. మరియు ఇది వారి జీవితానికి ఆదర్శవంతమైన దృక్పథం అవుతుంది.

ఓప్రభూ! నీఅనుగ్రహమైనా, లేక నీ పరీక్ష అయినా
నీ సంతోషమే మా సంతోషంగా ఉంటాము.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 27 FEB 2025, Issue No - 9.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

వారి ప్రభువు వారితోసంతృప్తి చెందాలనే ఉద్దేశంతోనే వారి శోధన మరియు కృషి ఉంటుంది. వారు కూడా చాలా ఓర్పుతో కష్టాలను మరియు బాధలను సహిస్తారు. వారి ఉదాహరణ ఒక రాజు మరియు అతని సేవకుడిని పోలి ఉంటుంది. ఆ ఉదాహరణలో ఇలా చెప్పుకోవడం జరుగుతుంది. పురాతన కాలంలో ఒకరాజు వద్దకు పుచ్చకాయల బుట్టను తీసుకు వచ్చారని చెబుతారు. రాజు అనుకున్నాడు. నా సేవకుడు ఇంతవరకు నాకు చాలా సేవలు చేశాడు. ఈరోజు నేను అతనికి సేవ చేస్తాను. కావున ఆ రాజు పుచ్చకాయను కోసి తన సేవకులలో ఒకరికి ఇచ్చాడు, సేవకుడు దానిని తిన్నాడు. రాజు ఆ ముక్క రుచిగా ఉందా అని అడిగాడు. అందుకు సేవకుడు ఇలా సమాధానం ఇచ్చాడు. “చాలా బాగుంది.” అలా ఆ రాజు గారు పుచ్చకాయలు కోసి సేవకునికి ఇస్తూ వచ్చాడు. ఆ సేవకుడు తింటూ ఉన్నాడు. చివరిగా రాజు గారు ఒక పుచ్చకాయ ముక్కను తినగా అది చాలా చేదుగా ఉంది. ఆ రాజు గారు సేవకున్ని పిలిచి ఇలా అడిగారు నేను పుచ్చకాయ తినగా అది చాలా చేదుగా ఉంది కానీ మీరు మాత్రం దానిని చాలా ఆనందంగా తిన్నారు. పైగా నేను అడిగినప్పుడు, చాలా బాగుంది’ అని మీరు చెప్పారు.” ఎందుకు అలా చేసారు?. అందుకు సేవకుడు ఇలా సమాధానం ఇచ్చాడు. “రాజు మీచేతి నుండి నాకు చాలా తీపి పదార్థాలు తినిపించారు. అలాంటప్పుడు ఈ రోజు ఆ చేత్తో ఒక్క చేదు పుచ్చకాయ తినవలసి వస్తే అది బాగాలేదని ఎందుకు చెప్పాలి?. అసలైన రుచి నాకు తినిపించే ఆచేతిలో ఉంది.

ఈ ఉదాహరణతో అర్థం చేసుకోవచ్చును. ఒక విశ్వాసి జీవితంలో అల్లాహ్ తాలా వైపు నుండి ఎదైన ఇబ్బంది వచ్చినట్లయితే, అతను దానిని ఓర్పుతో మరియు సహనంతో భరిస్తాడు. మరియు అతను నమ్మకం, విశ్వాసం పెంచుకున్న అల్లాహ్‌నే ఆ ఇబ్బందిని దూరం చేయమని దుఆలు చేస్తాడు. అంతేగాకా తన దైవం ఆ ఇబ్బందిని దూరం చేసిన తరువాత అసంఖ్యాకమైన అనుగ్రహాలను కురిపిస్తాడని ఆశిస్తాడు. ఎందుకనగా అల్లాహ్ ఈ విధముగా వాగ్దానం చేశాడు. **ఇన్న మఅల్ ఉస్‌రి యుస్‌రా (సూరాఅన్నరాహ్: 06)**

మరోవైపు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఉనికిని విశ్వసించని కపటుడు మరియు నాస్తికుడు బాధలతో, కష్టాలతో, మరియు వ్యాధులతో తీవ్రంగా బాధపడుతుంటాడు. అతనికి సంతృప్తి మరియు శాంతి లభించదు. అతను రాత్రి నిద్రపోడు. శాంతి మరియు నిద్ర కోసం వారు మత్తు మరియు మాదక ద్రవ్యాలను ఉపయోగిస్తుంటారు. మరియు వారిలో కొందరు ఆత్మ హత్యలకు పాల్పడతారు. మరి కొందరు వారి మానసిక సమతుల్యతను కోల్పోతారు. ఎందుకంటే వారికి సంతృప్తి మరియు మనశ్శాంతి లభించు ఆధారం దొరకదు. నిరాశ నిసృహలతో మరణిస్తారు. **ఫఅతబిర్ యా ఉలిల్ అల్ బాబ్.**

రెండవ ప్రయోజనం: శ్రోతలారా! మరో విశేషం ఏమిటంటే, ప్రపంచంలో రెండు రకాల పిల్లలు ఉన్నారు. ఒకరు తల్లిదండ్రుల ప్రేమాప్యాయతలు ఉన్నవారు, మరొకరు అనాథలు. తల్లిదండ్రుల ప్రేమాప్యాయతలు ఉన్నవారు, వారికి ఏ అవసరం వచ్చిన తమ తల్లిదండ్రుల సన్నిధికి చేరుతారు. దయగల తండ్రి వారి ప్రతి అవసరాన్ని తీర్చుటకు ప్రయత్నిస్తాడు. కానీ తండ్రి లేని వారు తమకు అవసరం వచ్చినప్పుడు నిరాశ నిశృహలకు గురి అవుతుంటారు.

విశ్వాసులైన దాసులు మరియు అల్లాహ్ ఉనికిని తిరస్కరించే వారి ఉదాహరణలు కూడ పై విధముగానే ఉంటాయి. అల్లాహ్ తాలాను విశ్వసించువారు తమ సంరక్షకుడిపై మరియు తన దేవునిపై పూర్తి నమ్మకాన్ని కల్గియుంటారు. వారి విశ్వాసం అల్లాహ్ తాలా యొక్క ఈ వాగ్దానమును అనుసరించి ఉంటుంది.

**వఖాల రబ్బుకుం ఉద్‌ఊని అస్తజిబ్‌లకుం** (ముమిన్:61)

అనగా మీరు నన్ను పిలవండి. నేను మీ విన్నపాలను వింటాను.

మరల ఇలా తెలిపాడు. **వ ఇజా సఅలక ఇబాది అన్ని ఫ ఇన్ని ఖరీబున్ ఉజీబు దఅవత ద్దాఇ ఇజా ద ఆని ఫల్‌యస్తజీబూలీ వల్ యూమినూ బీ లఅల్లహుం యర్‌షుదూన్** (బఖర: 187) నా దాసులు నా గురించి నిన్ను అడిగినప్పుడు, నేను ఖచ్చితంగా సమీపంలోనే ఉన్నాను. అతను నన్ను పిలిచే అభ్యర్థి యొక్క ప్రార్థనకు నేను సమాధానం ఇస్తాను. అతను చేయవలసింది కేవలం నా ఆదేశాలను పాటించడం, నన్ను విశ్వసించడం. ఫలితముగా వారు మార నిర్దేశం చేయబడుతారు.

**సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌పై విశ్వాసం పెంచుకున్న వ్యక్తిస్వయంగా అల్లాహ్ రక్షణలోఉన్నట్లు భావిస్తాడు.**

అల్లాహ్ తాలా ఉనికిని విశ్వసించే వ్యక్తికి లభించే ఒక ప్రయోజనం మరియు ఆశీర్వాదం ఏమిటంటే, అతను ప్రతి ఆపద సమయంలో అల్లాహ్ తాలా యొక్క రక్షణలో ఉన్నాను అని విశ్వసిస్తాడు మరియు అతనికి అల్లాహ్ తాలా యొక్క ఈ వాగ్దానంపై విశ్వాసం కలిగి ఉంటాడు. అనగా **ఫలా ఖౌఫున్ అలైహిం వలా హుం యహ్‌జనూన్** (బఖర:39) వారికి భయం ఉండదు, దుఃఖం ఉండదు.

ఈ క్రమంలోనే సయ్యద్నా హజ్రత్ ముహమ్మదు ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి సహచరలు రిజ్వానుల్లాహి అజ్మాయీన్‌ల చరిత్రలలో, ఈవిషయంలో విశ్వాసం కలిగించే అనేక సంఘటనలు ప్రస్తావించబడ్డాయి. వాటిలో ఒక దానిని హజ్రత్ జాబిర్ (ర.అ) ఇలా వివరించారు.

క్రీ.శ.628, హిజ్రీ7వ సంవత్సరంలో, దైవ ప్రవక్త (స) జాతిర్రిఖఅ యుద్ధానికి వెళ్ళారు. హుజూర్ సల్లల్లాహ్ అలైహి వసల్లం సహచరులతో కలిసి తిరిగి వస్తున్న సమయంలో మార్గ మధ్యలో ఒక చెట్టు క్రింద సేదతీర్చుకోవడం కోసం కూర్చున్నారు. హుజూర్ (స) ఖడ్గమును ఒక మరొక చెట్టుకు వ్రేలాదిసారు. హజ్రత్ జాబిర్ (ర) వివరిస్తున్నారు, మేము కూడా నిద్రలోకి జారుకున్నము. అప్పుడు ఒక్కసారిగా దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) స్వరం వినిపించింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను పిలుస్తున్నారు. మేము ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు వెళ్లినప్పుడు అక్కడ ఒకశత్రువు నిలబడి ఉన్నాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా తెలియ జేశారు. నేను నిద్రపోయినప్పుడు ఈశత్రువు నన్ను నిద్ర నుండి మేల్కొపాడు. ఆ సమయంలో నా ఖడ్గము అతని చేతిలో ఉన్నది. అతడు నాతో నా నుండి నిన్ను ఎవరు కాపాడుతారు? అని అడిగాడు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం “అల్లాహ్ – అల్లాహ్ – అల్లాహ్ ” అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ ఖడ్గము ఆ శత్రువు చేతిలో నుండి క్రింద పడిపోయింది. అతడు ఏమి చేయలేక పోయాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖడ్గమును తీసుకున్నారు. ఆపై ఆ శత్రువును ఇప్పుడు నిన్ను నా నుండి ఎవరు కాపాడుతారు? అని అడిగారు. అప్పుడు ఆ శత్రువు మీరే నన్ను క్షమించాలి అని సమాధానం ఇచ్చాడు.”

**(బుఖారి కితాబుల్ మఘాజి, బాబు ఘజవతు జాతిర్రికాఇ)**

శ్రోతలారా, దైవప్రవక్త (స) తన అల్లాహ్‌పై పూర్తి విశ్వాసంను కలిగి ఉన్నారు. ఆ అల్లాహ్‌యే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ శత్రువు యొక్క కీడు నుండి రక్షించాడు. అందుకు భిన్నముగా చూసినచో ఆ శత్రువుకు ఏకేశ్వరుడైన అల్లాహ్‌పై విశ్వాసం లేకుండెను. అందుకే అతడు ఎలాంటి రక్షకుడిని పొందలేదు. తన మోక్షం కోసం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభ్యర్థించుకున్నాడు. ఈ ఘటన ద్వారా తెలియునదేమనగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిన విధానంనకు అనుగుణముగా అనుసరిస్తూ ఏ విశ్వాసుడైతే అల్లాహ్‌పై పూర్తి విశ్వాసాన్ని కల్గియుంటాడో అతడిని అల్లాహ్ తాలా అన్ని రకాల ఆపదల నుండి కాపాడుతాడు.

అదే విధముగా మరొక ఘటనను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్ర నుండి మీ ముందు ప్రస్తావించుతాను.

1904 మరియు 1905వ సం॥లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కరందీన్ వ్యాజ్యము విషయంలో గుర్దాస్‌పూర్‌లో ఉన్నారు. ఒక అనుచరుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి వచ్చి న్యాయమూర్తి మిమ్ములను శిక్షించి, జైలులో బంధించాలనే నిర్ణయంతో ఉన్నాడు. ఈ వ్యాజ్యములో మీరే అతని బలి అని కూడ అతడు భావిస్తున్నాడు అని తెలిపారు. అనుచరుడు మరల ఇలా తెలిపారు. ఎప్పుడైతే నేను బలి అనే పదాన్ని పలికానో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పడుకున్న చోట నుండి ఒక్కసారిగా లేచి కూర్చున్నారు. ఆపై ఇలా అన్నారు. నేను బలిని కాదు. నేను సింహాన్ని. అది కూడ సాధారణ సింహాన్ని కాదు, అల్లాహ్ యొక్క సింహాన్ని. దేవుని సింహంపై చేయి వేసేంత ధైర్యం ఉన్నదా? అని అన్నారు.

**(సీరతుల్ మహ్దీ, భాగం 1, పేజి 87, కథనము 107)**

మరల ఇలా తెలిపారు.

దైవజనులకు సవాలు విసరడం అంత మంచిది కాదు.

సింహంపై చేయి వేయకు ఓ ఏడుపుగొట్టువాడా!

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి తమ అల్లాహ్ సంరక్షణపై పూర్తి నమ్మకం, విశ్వాసం ఉన్నది. వారి నిష్టాపరతయే వారిని ఎల్లవేళలా కాపాడుతుంది. ఈ నడవడికనే ప్రతి అహ్మదీయుడు అనుసరిస్తూ అల్లాహ్‌పై పూర్తి నమ్మకాన్ని పెంచుకోవాలి. అలాంటివారినే అల్లాహ్ తాలా కాపాడుతాడు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz